జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 11 నవంబర్ 2026
పేజీలు : 8

మంచిర్యాల అభివృద్ధికి రూ.225 కోట్లతో బ్రిడ్జిలు, రహదారుల నిర్మాణం

ఏడాదిలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు



మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి):మంచిర్యాల నగరంలో నూతన రహదారుల నిర్మాణం, రోడ్ల విస్తరణతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా నగరంలోని రాళ్లపేట సమీపంలో రాళ్లవాగుపై రూ.23 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జి పనులను మంగళవారం మేయర్ దర్ని మధుకర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంచిర్యాల నగరంలో సుమారు రూ.225 కోట్లతో బ్రిడ్జిల నిర్మాణం, నూతన రహదారుల విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

గోదావరి పుష్కరాల పనులకు పక్కా అంచనాలతో బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

చెన్నూరు పుష్కర ఘాట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..
అధికారులకు కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం

చెన్నూరు, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో, పూర్తి వివరాలతో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డీసీపీ ఎ.భాస్కర్, అదనపు కలెక్టర్లు





బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో పూర్తి వివరాలతో సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణలో భాగంగా అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో, పూర్తి వివరాలతో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు సంబంధించి ప్రభుత్వ శాఖల వారీగా చేపట్టవలసిన అభివృద్ధి పనులు, నిర్వహణ పనులు, భూసేకరణ, విద్యుత్ ఛార్జీలు, ఇరిగేషన్ తదితర అవసరాలకు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను



అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

నిబంధనలు ఉల్లంఘిస్తే కార్డుల రద్దు తప్పదు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 10 ,(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లాలో అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు.మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అక్రెడిటేషన్ కమిటీ మూడో విడత సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అందిన దరఖాస్తులను పరిశీలించి, అర్హతలు, నిబంధనల అమలుపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిస్టులు వృత్తి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజూ దినపత్రికల ప్రచురణ, హాజరు వివరాలు తప్పనిసరిగా



ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కార్డులు పొందినట్లు గుర్తిస్తే వాటిని రద్దు చేస్తామని తెలిపారు. అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేయడం, వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కార్డులను వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అక్రెడిటేషన్ కన్వీనర్ మెంబర్, డి పి ఆర్ ఓ ఇ. విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు అల్వాల హనుమంతు, రవీందర్, మహేష్, రాజేశ్వర్, అశోక్, నాగరాజు, వసీం, ప్రేమ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలి

జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా గుర్తించాలి

రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలి: సీపీఐ నేత ఆత్మకూరి చిరంజీవి

ఆసిఫాబాద్, నవంబర్ 10 ప్రజా జ్యోతి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి డిమాండ్ చేశారు. కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని కోరుతూ మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరువు పరిస్థితుల వల్ల రైతాంగం, వ్యవసాయ రంగంపై ఆధారపడిన కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు, ఉపాధి కోల్పోతున్న



వ్యవసాయ కూలీలకు తక్షణ సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపెల్లి దివాకర్ గౌడ్, భోగే ఉపేందర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరగాలి.

--జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట,నవంబర్ 10 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....ప్రజా శ్రేయస్సులో భాగంగా బియ్యం ధరల నియంత్రణ కోసమే అవుట్ లెట్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల



బరువుతో కూడిన బి.పి.టి. న్యూ రైస్ బ్యాగ్ ను రూ. 1352, హెచ్.ఎం.టి. స్టీమ్ బియ్యం బస్తా రూ. 1898, జై శ్రీరామ్ పాత బియ్యం రూ. 2028 చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపాలని నిర్వాహకులకు సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాములు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు నల్ల్లాను కాంతయ్య, కొత్త వెంకటేశ్వర్లు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోటాపలుకుల సత్తయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగి కుమారుడికి గ్రూప్-2లో ఘన విజయం.. ఏసీటీఓగా ఎంపిక

క్రాంతి కుమార్‌ను శాలువాతో సత్కరించి అభినందించిన శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ రంగంలో ఉన్నత పదవులు సాధించడం సంస్థకు గర్వకారణమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పీసీ విభాగంలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న నాగుల భానేష్ కుమారుడు క్రాంతి కుమార్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలో విజయం సాధించి అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ (ఏసీటీఓ)గా ఎంపికై ప్రస్తుతం జగిత్యాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సింగరేణి వారసుడిగా ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాన్ని సాధించిన క్రాంతి కుమార్‌ను జీఎం మునిగంటి శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత ఉద్యోగాలు సాధించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. సంస్థ ఉద్యోగులకు ఉద్యోగపరంగా, సంక్షేమపరంగా కల్పిస్తున్న సౌకర్యాలు వారి కుటుంబాల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. తన కుమారుడు ఈ స్థాయికి చేరుకోవడంలో సింగరేణి సంస్థ పాత్ర మరువలేనిదని భానేష్ పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగిగా పనిచేయడం వల్ల పిల్లలకు ఉన్నత విద్యను అందించడంతోపాటు, వారు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించేందుకు అవసరమైన ఆర్థిక వెసులుబాటు లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, ఎస్ అండ్ పీసీ జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, జమేదార్ రాంచందర్, సీనియర్ సెక్యూరిటీ గార్డు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన అధికారులు

అత్యవసర కాల్స్‌కు తక్షణమే స్పందించాలి

ఆసిఫాబాద్, నవంబర్ 10 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న 108 అత్యవసర అంబులెన్స్‌ను ఉమ్మడి జిల్లా 108 ప్రోగ్రాం అధికారి జనార్దన్,



ఈఎంఈ క్రాంతి కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లోని వైద్య పరికరాలు, మందుల నిల్వలు, వాటి పనితీరును పరిశీలించడంతో పాటు సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు.గడువు ముగిసిన మందులను ప్రతి నెలా గుర్తించి తొలగించాలని సిబ్బందికి సూచించారు. అత్యవసర సహాయం కోసం కాల్ వచ్చిన వెంటనే స్పందించి సేవలు అందించాలని తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ మండల ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజలు అత్యవసర సమయాల్లో 108 సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో 108 ఈఎంటీ మెడికల్ టెక్నీషియన్ ప్రఫుల్, పైలట్ భీంరావు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధం

ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సమ్మె నోటీసు అందజేత



ఆసిఫాబాద్, నవంబర్ 10 ప్రజా జ్యోతి ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సమ్మె నోటీసు అందజేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ వారికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించకపోవడం విచారకరమన్నారు.ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం, రెండో పీఆర్సీలో రూ.30 వేల కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, రూ.50 లక్షల జీవిత బీమా, రిటైర్మెంట్ సమయంలో రూ.5 లక్షల ఆర్థిక సాయం, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆదివారం, పండుగ సెలవులతో పాటు క్యాజువల్, మెడికల్ సెలవులు మంజూరు చేయాలని, ఏఎన్ఎం, జీఎన్ఎం కోర్సులు పూర్తి చేసిన వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన రెండు డీఏలను ఆశా వర్కర్లకు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.ఆశా వర్కర్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి నగరం పద్మ, కోశాధికారి లక్ష్మి, నాయకులు యేసుమని, సుమిత్ర, పద్మ, సరోజ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల అభివృద్ధికి రూ.225 కోట్లతో బ్రిడ్జిలు, రహదారుల నిర్మాణం

ఏడాదిలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు







మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి):మంచిర్యాల నగరంలో నూతన రహదారుల నిర్మాణం, రోడ్ల విస్తరణతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా నగరంలోని రాళ్లపేట సమీపంలో రాళ్లవాగుపై రూ.23 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జి పనులను మంగళవారం మేయర్ దర్ని మధుకర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంచిర్యాల నగరంలో సుమారు రూ.225 కోట్లతో బ్రిడ్జిల నిర్మాణం, నూతన రహదారుల విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. లక్ష్మినగర్ నుంచి రంగపేట వరకు, క్వారీ రోడ్డు నుంచి అండాలమ్మ కాలనీ వరకు నాలుగు వరుసల రహదారులను నిర్మించనున్నట్లు వెల్లడించారు. అక్కడి నుంచి పాత మంచిర్యాల వరకు ఆరు వరుసల రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. నూతన రహదారుల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ పనులన్నింటినీ ఏడాదిలోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తోందని, అందులో భాగంగానే మంచిర్యాల పట్టణంలో సుందరీకరణతో కూడిన రహదారుల విస్తరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎమ్మెల్యే హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల నగర మేయర్ దర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పుదారి తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రంగపేట ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కడం నీటి విడుదలపై రైతులను మోసం చేసిన ఎంపి, ఎమ్మెల్యే.



జన్నారం,నవంబర్10(ప్రజాజ్యోతి) కడం నీటి విడుదలపై ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ పటేల్ లు తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను మోసం చేశారని చింత గూడ చైర్మన్ కమ్మల విజయ ధర్మ ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం రోజున తపాలాపూర్ చెక్ పోస్ట్ వద్ద రైతులంతా కలిసి కడం నీటిని విడుదల చేయాలని భారీ రాస్తారోకో నిర్వహించడంతో ఎంపీ నగేష్ కడం ప్రాజెక్టు నుండి 600 క్యూసెక్కుల నీటిని, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారని,కానీ కేవలం 162 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేసి రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఇది నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యమా లేక ఎంపీ, ఎమ్మెల్యే నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. కడం నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయని కావున కనీసం 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే పంటలు ఎండిపోకుండా పండే అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా కడం ప్రాజెక్టు నుండి ఎంపీ, ఎమ్మెల్యే ముందుకు వచ్చి కనీసం 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. లేనియెడల రైతులంతా కలిసి భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమనికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిటీమల్ల భరత్ కుమార్, మూల భాస్కర్ గౌడ్, అక్కపెల్లి నరసింహులు, బోర్లకుంట ప్రభుదాసు, సులువ జనార్దన్,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.ం

విద్య, పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

పాఠశాల, గ్రామపంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేసిన కలెక్టర్ హరిత



ఆసిఫాబాద్, నవంబర్ 10 ప్రజాజ్యోతి ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. మంగళవారం రెబ్బెన మండలంలో పర్యటించిన ఆమె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, ఇంగ్లీష్, గణితం, సైన్స్ సబ్జెక్టుల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రికార్డులు, క్యాష్‌బుక్‌ల నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటి పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని, గ్రామపంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని కార్యదర్శిని ఆదేశించారు. పరిపాలనలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హోదాలు కాదు.. స్నేహబంధాలే ముఖ్యం...!!!

కుటుంబ సమేతంగా 3వ జీడీసీ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి తరలిరావాలి

గెట్ టుగెదర్ విజయవంతానికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పలు సూచనలు

మంచిర్యాల లో ఈ నెల 29 న 3వ జీడీసీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి):మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల 3వ గెట్ టుగెదర్ (ఆత్మీయ సమ్మేళనం) కార్యక్రమాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సోమవారం రాత్రి మంచిర్యాల ఎమ్మెల్యే, కళాశాల సీనియర్ పూర్వ విద్యార్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 29 న ఆదివారం నిర్వహించ నున్న ఈ సమ్మేళనానికి సంబంధించి కార్యక్రమ రూపకల్పన, ఏర్పాట్లు, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం, వసతి సౌకర్యాలు తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పలు విలువైన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకే కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా కలుసుకోవడం ఎంతో ఆనందదాయకమని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి హోదాలు, ప్రత్యేక స్థానాలకు తావులేకుండా అందరూ సమానమేనని, మిత్రులుగా కలిసిమెలిసి ఆత్మీయతను పంచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సహా కార్యక్రమానికి హాజరై పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవాలని, పరస్పర గౌరవం, స్నేహభావంతో హుందాగా వ్యవహరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి ఎవరూ మద్యం సేవించి రాకూడదని, క్రమశిక్షణతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. వచ్చే మిత్రులను సాదరంగా ఆహ్వానించేందుకు వాలంటీర్లను నియమించి, వారికి తగిన బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం కార్యక్రమ వేదికపై ఎవరూ ప్రత్యేకంగా కూర్చోవడం ఉండదని, అందరూ ఒకే స్థాయిలో మిత్రులుగా పాల్గొంటారని నిర్వాహకులు స్పష్టం చేశారు. నాటి గురువులకు ప్రత్యేక గౌరవం కల్పించడంతో పాటు, కొందరు ప్రముఖులకు చిరు సత్కారాలు నిర్వహించాలని నిర్ణయించారు. జీడీసీ ఓయూ-ఓఎస్ అసోసియేషన్‌కు విరాళాలు అందించిన మిత్రులను సత్కరించనున్నారు. అయితే ఎవరూ శాలువాలు, పుష్పగుచ్ఛాలు తీసుకురావద్దని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాట్లాడాలనుకునే వారు ముందుగా అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని, సంవత్సరాల వారీగా లేదా గ్రూపుల వారీగా ఒక్కరికి మాత్రమే అవకాశం కల్పించి, ప్రసంగానికి రెండు నిమిషాల సమయం మాత్రమే కేటాయించాలని నిర్ణయించారు. 1977 నుంచి 1988 వరకు కళాశాల విద్యార్థి సంఘానికి సంబంధించిన గత జ్ఞాపకాలను





గుర్తుచేసేలా సంవత్సరాల వారీగా ఫ్లెక్సీలను ప్రదర్శించ నున్నారు. మహిళా పూర్వ విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ఏరియా వారీగా ఇన్‌చార్జీలను నియమించనున్నారు. భవిష్యత్తులో పూర్వ విద్యార్థులందరికీ ఉపయోగపడే విధంగా జీడీసీ అసోసియేషన్ పేరుతో స్పోర్ట్స్ గెస్ట్ హౌస్ నిర్మించాలనే ప్రతిపాదనను కూడా సమావేశంలో చర్చించారు.

దూర ప్రాంతాల నుంచి వచ్చే మిత్రులకు వసతి సౌకర్యం...

ఇతర ప్రాంతాలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే పూర్వ విద్యార్థుల కోసం నిర్వాహకులు వసతి సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటివరకు ఇద్దరు మిత్రులు మాత్రమే తమకు వసతి అవసరమని వివరాలు తెలియజేశారని, ఇంకా ఎవరైనా వసతి కోరుకునేవారు ముందుగానే నిర్వాహకులకు సమాచారం అందించాలని కోరారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే మిత్రులు పరస్పరం సమన్వయం చేసుకొని కలిసి ప్రయాణిస్తే మరింత సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఏవైనా సహాయ సహకారాలు అవసరమైతే నిర్వాహకులను సంప్రదించాలని సూచించారు.

నవంబర్ 29న ఆత్మీయ కలయిక...

ఈ నెల 29వ తేదీ ఆదివారం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 3వ జీడీసీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రథమ పౌరుడిగా, అదే కళాశాల పూర్వ విద్యార్థిగా ఉన్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోర్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పి. ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి టి. విజయ్ కుమార్, కార్యదర్శి, వి. పూర్ణచందర్ రావు, కోశాధికారి, కార్యవర్గ సభ్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఆహ్వానం.. అందరూ భాగస్వాములు కావాలి ...

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ గ్రూపులో లేని ఇతర పూర్వ విద్యార్థులకు, తమ తమ స్నేహితులకు, స్నేహితుల గ్రూపుల్లోనూ ఈ సమాచారాన్ని చేరవేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా మిత్రులను ఆహ్వానించి పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సమేతంగా వచ్చి పాత స్నేహాలను పునరుద్ధరించుకుంటూ ఆనందాలను పంచుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశం కార్యక్రమ వివరాల ప్రకారం ఈ నెల 29(ఆదివారం) సమయం: ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు,వేదిక: పద్మనాయక కళ్యాణ మండపం, కాలేజ్ రోడ్, మంచిర్యాల లో జరుగనున్నది .వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు పి. ప్రభాకర్ రావు: 98494 99952, టి. విజయ్ కుమార్: 94400 63499, 81252 63499వి. పూర్ణచందర్ రావు: 98660 39168 లని తెలిపారు .హోదాలు, అంతస్తులు, భేదాలు పక్కనపెట్టి స్నేహబంధాలకు పెద్దపీట వేస్తూ, కుటుంబాలతో కలిసి పాత కళాశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకునే ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని చిరస్మరణీయంగా మార్చాలని జీడీసీ ఓయూ-ఓఎస్ అసోసియేషన్, మంచిర్యాల నిర్వాహకులు పూర్వ విద్యార్థులందరికీ విజ్ఞప్తి చేశారు. "మన వయసు పెరిగినా.. మన స్నేహం మాత్రం ఎప్పటికీ యవ్వనమే" అనే నినాదంతో అందరం కలుద్దాం.. ఆనందంగా గడుపుదాం.. 3వ జీడీసీ గెట్ టుగెదర్‌ను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

కల్యాణలక్ష్మి దరఖాస్తులపై అధికారుల నిర్లక్ష్యం!

నెలల తరబడి పెండింగ్‌లో లబ్ధిదారుల దరఖాస్తులు

కలెక్టర్ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దినకర్ డిమాండ్

ఆసిఫాబాద్ నవంబర్ 10 ప్రజా జ్యోతి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణలక్ష్మి పథకం దరఖాస్తుల పరిష్కారంలో వాంకిడి తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దినకర్ విమర్శించారు. నెలల తరబడి లబ్ధిదారుల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచుతూ వారిని కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు అందాల్సిన ఆర్థిక సాయం సకాలంలో అందకపోవడంతో బాధిత కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించాలని కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు వెంటనే న్యాయం చేయాలని దినకర్ డిమాండ్ చేశారు.




తెలంగాణ జెన్‌కోకు రోజుకు 75 వేల టన్నుల బొగ్గు సరఫరా చేయాలని సింగరేణి నిర్ణయం

యాదాద్రి విద్యుత్ కేంద్రానికి నైనీ గని నుంచి 16 వేల టన్నుల బొగ్గు తరలింపు

సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో తెలంగాణ జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు రోజుకు 75 వేల టన్నుల బొగ్గు సరఫరా చేయాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నిర్ణయించింది. ఒడిశాలోని నైనీ బొగ్గు గని నుంచి యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి రోజుకు కనీసం 16 వేల టన్నుల బొగ్గు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీష్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు తెలంగాణ జెన్‌కో విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాపై సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తాజా సమావేశంలో జెన్‌కోకు బొగ్గు సరఫరాను మరింత పెంచాలని నిర్ణయించారు. తెలంగాణ జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు రవాణాలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ తర్వాతే ఇతర రాష్ట్రాల విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సంస్థ డైరెక్టర్లు, ఏరియా జనరల్ మేనేజర్లకు సూచించారు. గత మూడు, నాలుగేళ్లతో పోలిస్తే ఈ ఏడాది తెలంగాణ జెన్‌కోకు అధికంగా బొగ్గు సరఫరా చేస్తున్నామని, రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరిగితే సింగరేణి తన ఉత్పత్తి సామర్థ్యం మేరకు మరింత బొగ్గు అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఒడిశాలోని నైనీ బొగ్గు గనిలో ప్రస్తుతం రోజుకు





సుమారు 20 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే మూడు లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని సీఎండీ తెలిపారు. యాదాద్రి విద్యుత్ కేంద్రానికి బొగ్గు రవాణాను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జెన్‌కో అధికారులకు సూచించారు. ఒడిశాలో స్థానిక రవాణా సమస్యల కారణంగా బొగ్గు తరలింపులో కొంత జాప్యం జరుగుతోందని, ఈ నెలాఖరు నుంచి రోజుకు 16 వేల టన్నుల బొగ్గు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీష్ వివరించారు. గని నుంచి సమీప రైల్వే సైడింగ్ వరకు రోడ్డు మార్గంలో బొగ్గు రవాణాను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత సమావేశాల అనంతరం బొగ్గు రవాణా పెరగడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. నైనీ గనిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గు కోసం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల విద్యుత్ సంస్థలతో పాటు పలు ప్రైవేట్ సంస్థలు కూడా విజ్ఞప్తి చేస్తున్నాయని నైనీ జనరల్ మేనేజర్ సమావేశంలో ప్రస్తావించారు. అయితే నైనీ గని బొగ్గులో మొదటి ప్రాధాన్యత తెలంగాణ జెన్‌కోకే ఇవ్వాలని, మిగిలిన బొగ్గును ఇతర సంస్థల అవసరాలకు అనుగుణంగా రవాణా చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సింగరేణి సీఎండీ మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ నైనీ బొగ్గు రవాణా అంశంపై తెలంగాణ జెన్‌కో అధికారులతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, తిరుమలరావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్‌తో పాటు తెలంగాణ జెన్‌కో డైరెక్టర్ (కోల్ అండ్ లాజిస్టిక్స్) నాగ్య, రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల చీఫ్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ల హక్కుల రక్షణకు పోలీసుల భరోసా

వివక్ష, వేధింపులకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలి

ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ జిల్లా ఇన్‌చార్జ్ సత్యనారాయణ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంగళవారం మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా పరిధిలోని ట్రాన్స్‌జెండర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ల హక్కులు, భద్రత, సంక్షేమం, చట్టపరమైన రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం--2019 ప్రకారం వారిపై ఎలాంటి వివక్ష, వేధింపులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నివాసం తదితర రంగాల్లో ట్రాన్స్‌జెండర్ల హక్కులకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుందని వివరించారు. ఎవరైనా అవమానించినా, వేధింపులకు గురిచేసినా లేదా తమ హక్కులకు భంగం కలిగించినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలోని ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా వారి భద్రత, సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సోషల్ మీడియా వేదికల ద్వారా సైతం హక్కులు, చట్టపరమైన రక్షణపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలో ట్రాన్స్‌జెండర్ల పట్ల వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ వారిని గౌరవంతో, సమానత్వ భావనతో చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్



ఎస్ఐ హైమతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు.. రైతులను ఆదుకోవాలి

దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం చేపట్టాలి.. మంచిర్యాల జిల్లాకు ఎల్లంపల్లి నుంచి 20 టీఎంసీల సాగునీరు కేటాయించాలి

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన నిర్మించాలి సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో భారీ ధర్నా

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి):ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సమగ్ర నీటి విధానాన్ని అమలు చేయాలని సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం చేపట్టి ప్రతి ప్రాంతానికి సాగు, తాగునీరు అందించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరారు. మంచిర్యాల జిల్లాలో వ్యవసాయానికి సాగునీటి కొరత లేకుండా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి 20 టీఎంసీల సాగునీరు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టి, పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వంటి ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే అంచనా వేసి రైతులను ఆదుకునేలా ప్రభుత్వాలు ముందుచూపుతో వ్యవహరించాలని అన్నారు. నీటి ఎద్దడిని నివారించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి, అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన





బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కరువు పరిస్థితులను ఆసరాగా చేసుకొని రైస్ మిల్లర్లు, ట్రేడర్లు బియ్యం ధరలను అధికంగా పెంచుతూ సామాన్య ప్రజలపై అదనపు భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. బియ్యం ధరల పెరుగుదలను తక్షణమే నియంత్రించడంతో పాటు కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు పంట నష్టపరిహారం, సాగునీటి సౌకర్యం, అవసరమైన వ్యవసాయ సహాయం అందించాలని, సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులు అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారం కోరుతూ అదనపు కలెక్టర్ వడాల రాములుకు సీపీఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మంచిర్యాల జిల్లా రైతుల సాగునీటి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, బొల్లం పూర్ణిమ, ఇప్పకాయల లింగయ్య; జిల్లా కార్యవర్గ సభ్యులు కలిందర్ అలీ ఖాన్, కారుకూరి నగేష్, లింగం రవి, దాగం మల్లేష్, మిట్టపల్లి శ్రీనివాస్, రేగుంట చంద్రకళ, చిప్ప నర్సయ్య; మండల కార్యదర్శులు కొండు బానేష్, బొంతల లక్ష్మీనారాయణ, వనం సత్యనారాయణ, మేదరి దేవావరం, అందే పురుషోత్తం, దేవి పోచన్న, కామేర దుర్గరాజ్, తిలక్ అంబేద్కర్ పాల్గొన్నారు. అలాగే సీపీఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, మామిడి గోపి, కొట్టే కిషన్ రావు, మొగిలి లక్ష్మణ్, గుండా చంద్ర మాణిక్యం, మేకల రాజేశం, జాడి పోషం, చాడా మహేందర్ రెడ్డి, కాదండి సాంబయ్య, ఎగుడ మొండి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కమిషనర్ సమీక్ష

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ మంగళవారం అన్ని జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వివిధ ప్రోగ్రాం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంను నిర్వహించారు. మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి మంగళవారం జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ, గర్భిణుల నమోదు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, టీకాల కార్యక్రమాల అమలుపై ఆరా తీశారు. ప్రతి బుధవారం, శనివారం నిర్వహించే టీకాల కార్యక్రమానికి అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ టీకాలు అందించాలని సూచించారు. అదేవిధంగా అసంక్రమిత వ్యాధులైన బీపీ, మధుమేహం, క్యాన్సర్ బాధితులను ముందస్తుగా గుర్తించి తగిన వైద్య పరీక్షలు నిర్వహించడం, అవసరమైన మందులు అందించడం, సకాలంలో చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీవనశైలి మార్పులతో వచ్చే వ్యాధుల నివారణతో పాటు సంక్రమిత వ్యాధులు, కీటక జనిత వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. టెలీ మానస్, ఈ-ఔషధి, ఈ-సంజీవని, మీ ప్రాణం కార్యక్రమాల అమలు, క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపు, వారికి పోషకాహార కిట్ల పంపిణీ, జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల సేవలు, కుక్కకాటు, పాముకాటు బాధితులకు వైద్య సేవలు, క్రిటికల్ కేర్ సేవలు, వ్యాక్సిన్ల లభ్యత తదితర అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. మీ ప్రాణం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విధులకు హాజరును తప్పనిసరిగా నమోదు చేయడం, వైద్య శిబిరాల నిర్వహణ, లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన వివరాల నమోదు, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై కూడా కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అధికారులకు



సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అరుణశ్రీ, డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లా ఆరోగ్య బృందం సభ్యులు ఆర్.ఎస్. పద్మ, కాకిరాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సుమన్, సురేందర్, ఫార్మసీ అధికారులు శ్రీనివాస్, కంటి సంబంధిత కార్యక్రమ అధికారి శంకర్ తదితరులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ పెంపు కంటే ముందు.. పెన్షన్ భద్రతకు భరోసా ఏది?

పెన్షన్ ఫండ్ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి భవిష్యత్తు చెల్లింపులకు పటిష్టమైన ప్రణాళిక అవసరం

సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్



మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): బొగ్గు గని కార్మికుల శ్రమ దేశ పారిశ్రామిక అభివృద్ధికి, ఆర్థిక ప్రగతికి ఎనలేనిది. విద్యుత్ ఉత్పత్తి నుంచి ఉక్కు పరిశ్రమ వరకు, సిమెంట్ తయారీ నుంచి అనేక పారిశ్రామిక రంగాల వరకు బొగ్గు కీలకమైన ముడిసరుకు. భూగర్భంలో ప్రాణాలను పణంగా పెట్టి, ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసిన కార్మికులు తమ జీవితంలోని విలువైన సంవత్సరాలను దేశ నిర్మాణానికి అంకితం చేశారు. అలాంటి కార్మికులు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం గడపడానికి పెన్షన్ ఒక్కటే ప్రధాన ఆధారం. అయితే నేడు బొగ్గు గని కార్మికుల పెన్షన్ వ్యవస్థ భవిష్యత్తుపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బొగ్గు గని కార్మికుల కోసం అమలులో ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998 లక్ష్యం పదవీ విరమణ చేసిన కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం. కానీ కాలక్రమేణా పెరుగుతున్న జీవన వ్యయం, వైద్య ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలు పెన్షనర్ల జీవితాలను భారంగా మార్చాయి. మరోవైపు కనీస పెన్షన్ పెంపు, కరువు భత్యం, పెన్షన్ సవరణ వంటి అంశాలు ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెన్షన్ పెంచాలని కోరడం ఎంత ముఖ్యమో, ప్రస్తుతం అమలులో ఉన్న పెన్షన్ వ్యవస్థను దీర్ఘకాలం కొనసాగించేలా పెన్షన్ నిధిని పరిరక్షించడం కూడా అంతే ముఖ్యం. పెన్షన్ పెంపు కోసం పోరాడుతూనే పెన్షన్ ఫండ్ ఆర్థిక స్థితిగతులపై సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉంది. పెన్షన్ నిధి సమీకరణకు సంబంధించి 2017 నుంచి బొగ్గు సంస్థల యాజమాన్యాలు, ఉద్యోగుల ప్రాథమిక వేతనం నుంచి చెరో 7 శాతం చందా విధానం అమలవుతోంది. అదేవిధంగా సెప్టెంబర్ 2020 నుంచి ప్రతి టన్ను బొగ్గుపై రూ.10, ఏప్రిల్ 2025 నుంచి ప్రతి టన్ను బొగ్గుపై రూ.20 చొప్పున బొగ్గు సంస్థల యాజమాన్యాల నుంచి నిధుల సమీకరణ చర్యలు అమలులోకి వచ్చాయి. అయితే ఇన్ని చర్యలు తీసుకున్నప్పటికీ పెన్షన్ వ్యవస్థ ఆర్థికంగా ఎంతవరకు బలోపేతమైంది? భవిష్యత్తులో పెన్షనర్లకు నిరంతరాయంగా పెన్షన్ చెల్లించడానికి అవసరమైన నిధులు సమకూరుతున్నాయా? పెన్షన్ ఫండ్ ఆదాయం, వ్యయం పెట్టుబడులు, భవిష్యత్తు ఆర్థిక బాధ్యతలకు సంబంధించిన వివరాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉంది. పెన్షన్ ఫండ్ ఆర్థిక పరిస్థితిపై సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ), బొగ్గు పరిశ్రమల యాజమాన్యాలు వాస్తవ గణాంకాలను వెల్లడించాలి. నిధుల కొరత ఉంటే అందుకు కారణాలేమిటి? లోటును పూడ్చేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి? భవిష్యత్తులో పెన్షన్ చెల్లింపులకు ఎలాంటి భరోసా కల్పించబోతున్నారు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలి. బొగ్గు పరిశ్రమలో యాంత్రీకరణ, సాంకేతిక పరిజ్ఞానం పెరుగుదల, ఉద్యోగ నియామకాల్లో మార్పుల కారణంగా ప్రస్తుత ఉద్యోగుల సంఖ్య తగ్గుతున్న పరిస్థితి కనిపిస్తోంది. అదే సమయంలో గతంలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, కుటుంబ పెన్షనర్ల సంఖ్య పెరుగుతోంది. దీనివల్ల భవిష్యత్తులో పెన్షన్ నిధిపై ఆర్థిక ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. వేతన సవరణలతో భవిష్యత్తులో పెన్షన్ చెల్లింపుల బాధ్యతలు కూడా పెరిగే పరిస్థితి ఉంటుంది. ఈ మార్పులను ముందుగానే అంచనా వేసి శాస్త్రీయమైన ఆర్థిక ప్రణాళిక రూపొందించాలి. కేవలం ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా రాబోయే పదేళ్లు, ఇరవై ఏళ్ల పెన్షన్ బాధ్యతలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. తెలంగాణలో బొగ్గు పరిశ్రమకు వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థలో వేలాది మంది కార్మికులు దశాబ్దాల పాటు శ్రమించి పదవీ విరమణ చేశారు. వారి జీవితాలు కూడా కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్‌తో ముడిపడి ఉన్నాయి. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం, రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉన్న నేపథ్యంలో రెండు ప్రభుత్వాలు కూడా విశ్రాంత ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక బాధ్యత తీసుకోవాలి. పెన్షనర్ల హక్కుల కోసం పనిచేస్తున్న సంఘాలు, సంక్షేమ సంస్థలు కేవలం సభలు నిర్వహించడం, వినతిపత్రాలు సమర్పించడం, ఫొటోలు ప్రచురించడం వరకే పరిమితం కాకూడదు. పెన్షన్ నిధి పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలి. నిధుల ఆదాయ, వ్యయాల వివరాలను సేకరించాలి. నిధి భవిష్యత్తు ఆర్థిక స్థితిగతులపై నిపుణులతో విశ్లేషణ చేయించి, అవసరమైన పరిష్కార మార్గాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలి. పెన్షన్ పెంపు కోసం పోరాటం చేయడం ఎంత అవసరమో, పెన్షన్ నిధి భద్రతను కాపాడటం కూడా అంతే అవసరం. పెన్షన్ ఫండ్ పరిరక్షణను నిర్లక్ష్యం చేయడం భవిష్యత్తు తరాల పట్ల అన్యాయం చేసినట్లే అవుతుంది. నేడు పెన్షన్ పొందుతున్న వృద్ధుల జీవన గౌరవం ఎంత ముఖ్యమో, రేపు పదవీ విరమణ చేయబోయే ఉద్యోగుల భవిష్యత్తు కూడా అంతే ముఖ్యం. కాబట్టి పెన్షన్ పెంపు, పెన్షన్ నిధి పరిరక్షణ రెండింటినీ వేర్వేరు అంశాలుగా కాకుండా పరస్పరం అనుసంధానమైన లక్ష్యాలుగా చూడాలి. ప్రభుత్వాలు, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, బొగ్గు పరిశ్రమల యాజమాన్యాలు, ఉద్యోగ సంఘాలు, పదవీ విరమణ ఉద్యోగుల సంఘాలు సమన్వయంతో పనిచేయాలి. పెన్షన్ ఫండ్ ఆర్థిక పరిస్థితిపై పారదర్శకతతో కూడిన శ్వేతపత్రం విడుదల చేసి, భవిష్యత్తు పెన్షన్ చెల్లింపులకు పటిష్టమైన భరోసా కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణమే పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రయాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ గుడిపేట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందిన నేపథ్యంలో మంగళవారం ఆయన ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. పోలీస్ శాఖ అధికారులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రమాదానికి సంబంధించిన వివరాలను సీఐ రవీందర్, హాజీపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్‌లను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో జాతీయ రహదారిపై ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారికి ఇరువైపులా పెరిగిన పొదలను తొలగించాలని, వాహనదారులకు ఇబ్బందిగా ఉన్న పెద్ద చెట్ల తొలగింపునకు అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. కల్వర్టులను వెడల్పు చేయడంతో పాటు రాత్రివేళల్లో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రహదారిపై తెల్లని రంగు గీతలు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని అధికారులకు స్పష్టం చేశారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా పాత మంచిర్యాల నుంచి నగర శివారు ప్రాంతాల వరకు రహదారి విస్తరణ చేపట్టడంతో పాటు డివైడర్ల నిర్మాణానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా లిక్కర్ గోదాం ఎదుట లారీలు, డీసీఎం వ్యాన్లను రోడ్డుకు ఇరువైపులా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా చూడాలని గోదాం మేనేజర్ వాణి జయలక్ష్మికి సూచించారు. వాహనాల కోసం ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల కారణంగా మరోసారి ప్రాణనష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల ప్రయాణ భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, సంబంధిత అధికారులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కడం విడుదల విషయంలో ఎంపీ, ఎమ్మెల్యే ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

జన్నారం,నవంబర్10(ప్రజాజ్యోతి) కడెం ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదల విషయంలో ఎంపీ, ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలు ఆచరణలో అమలు కావడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఆందోళనలను విరమింపజేసేందుకు పోటాపోటీగా ప్రకటనలు చేసిన ప్రజాప్రతినిధులు, ప్రస్తుతం కేవలం 162 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని బీఆర్ఎస్ నాయకులు, రైతులు విమర్శించారు. ఇటీవల సోమవారం మండలం తపాలాపూర్ చెక్‌పోస్టు వద్ద రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఆందోళనకు స్పందించిన ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్ కడెం ప్రాజెక్టు నుంచి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయిస్తామని ప్రకటించగా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఇరువురు వేరువేరుగా పోటాపోటీన పత్రికా ప్రకటనలు చేశారు. అయితే ప్రస్తుతం కడెం ఎడమ కాలువ ద్వారా కేవలం 162 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేయడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లయితే చివరి ఆయకట్టు వరకు నీరు అంది పంటలు పండే అవకాశం ఉందన్నారు. లేకుంటే రైతుల పంటలు పూర్తిస్థాయిలో ఎండిపోయి ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని అధికారులు స్పందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల సమస్యను రాజకీయ ప్రకటనలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో నీటి విడుదల పెంచి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చింతగూడ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కమ్మల విజయధర్మ, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు భరత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, రైతులు కేపీ నరసింహులు, బోర్లకుంట ప్రభుదాస్, దేవయ్య భాస్కర్ గౌడ్, పాల్గొన్నారు.పోటాపోటీ ప్రకటనలు కాదు

నీటిని విడుదల చేసి మాట నిలబెట్టుకోవాలి

హామీలు 600..700 క్యూసెక్కులు.. విడుదల చేసింది 162 క్యూసెక్కులే!

నవతెలంగాణ– జన్నారం

కడెం ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదల విషయంలో ఎంపీ, ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలు ఆచరణలో అమలు కావడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఆందోళనలను విరమింపజేసేందుకు పోటాపోటీగా ప్రకటనలు చేసిన ప్రజాప్రతినిధులు, ప్రస్తుతం కేవలం 162 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని బీఆర్ఎస్ నాయకులు, రైతులు విమర్శించారు. ఇటీవల సోమవారం మండలం తపాలాపూర్ చెక్‌పోస్టు వద్ద రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఆందోళనకు స్పందించిన ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్ కడెం ప్రాజెక్టు నుంచి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయిస్తామని ప్రకటించగా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఇరువురు వేరువేరుగా పోటాపోటీన పత్రికా ప్రకటనలు చేశారు. అయితే ప్రస్తుతం కడెం ఎడమ కాలువ ద్వారా కేవలం 162 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేయడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లయితే చివరి ఆయకట్టు వరకు నీరు అంది పంటలు పండే అవకాశం ఉందన్నారు. లేకుంటే రైతుల పంటలు పూర్తిస్థాయిలో ఎండిపోయి ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని అధికారులు స్పందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల సమస్యను రాజకీయ ప్రకటనలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో నీటి విడుదల పెంచి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చింతగూడ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కమ్మల విజయధర్మ, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు భరత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, రైతులు కేపీ నరసింహులు, బోర్లకుంట ప్రభుదాస్, దేవయ్య భాస్కర్ గౌడ్, పాల్గొన్నారు.

నూతన కార్మిక చట్టాలపై సింగరేణి అధికారులకు మూడు రోజుల శిక్షణ



కొత్త లేబర్ కోడ్స్‌పై అవగాహన తప్పనిసరి.. ఉల్లంఘనలకు భారీ జరిమానాలు, జైలు శిక్షలు

శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన నాలుగు కార్మిక చట్టాలపై సింగరేణి బెల్లంపల్లి రీజియన్ అధికారులకు మూడు రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రముఖ న్యాయ నిపుణులు పార్వతీశం ఆధ్వర్యంలో సోమవారం నుంచి బుధవారం వరకు శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి గెస్ట్‌హౌస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ శిక్షణలో శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి, ఎస్టీపీపీ ప్రాంతాలకు చెందిన పర్సనల్, ఇంజనీరింగ్, మైనింగ్ తదితర విభాగాల అధికారులు పాల్గొంటున్నారు. మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కార్మిక చట్టాలపై సింగరేణి అధికారులు ప్రతి ఒక్కరూ సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కొత్త లేబర్ కోడ్స్‌లో నిబంధనల ఉల్లంఘనలకు భారీ జరిమానాలతోపాటు జైలు శిక్షలు విధించే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. యాజమాన్యం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని కార్మిక చట్టాల్లోని నిబంధనలు, విధివిధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంకు ఎస్‌వో టి.కృష్ణప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సత్యనారాయణ, బెల్లంపల్లి ఎస్‌వో టు జీఎం స్వామిరాజు, మందమర్రి ఏజీఎం సంతోష్‌కుమార్, ఎస్టీపీపీ పర్సనల్ హెచ్ఓడీ ఎస్.వి.రాజేశ్వరరావు, వివిధ గనుల మేనేజర్లు, ఇంజనీర్లు, పర్సనల్ విభాగం అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వ ప్రాధాన్యత

320 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



జైపూర్ నవంబర్ 10 ప్రజా జ్యోతి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 320 మంది విద్యార్థులకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారితో ఆప్యాయంగా ముచ్చటిస్తూ చదువులో ఎదురవుతున్న సమస్యలు విద్యాభ్యాసం భవిష్యత్తులో సాధించాలనుకుంటున్న లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవ తీసుకుని రూ.10 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా తీర్చిదిద్దేందుకు అవసరమైనన్ని నిధులు వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సోమనపల్లి గ్రామంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ పాఠశాల అందుబాటులోకి వస్తే చెన్నూరు నియోజకవర్గ విద్యార్థులకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ సంకల్పమని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు.విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటిని సాధించే దిశగా కష్టపడి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఐదేళ్ల నిరీక్షణకు తెర

131 మంది మున్సిపల్ కార్మికులకు పీఎఫ్ బకాయిల చెల్లింపు

రూ.3 కోట్ల పీఎఫ్ బకాయిల విడుదలలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవ

కృతజ్ఞతలు తెలుపుతూ భారీ ర్యాలీతో ఎమ్మెల్యేకు కార్మికుల ఘన సన్మానం

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ విభాగానికి చెందిన 131 మంది మున్సిపల్ కార్మికులకు ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) బకాయిల చెల్లింపులో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కార్మికులకు పీఎఫ్ బకాయిలు అందించడంతో పాటు ఈఎస్ఐ సౌకర్యాల కల్పనకు కృషి చేశారు. ఈ ఏడాది మే 1న మేడే సందర్భంగా కార్మికులకు సంబంధించిన సుమారు రూ.3 కోట్ల పీఎఫ్ బకాయిల చెక్కును ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అందజేశారు. ఆయన ప్రత్యేక కృషి ఫలితంగా అక్టోబర్ 20న 131 మంది కార్మికుల బ్యాంకు ఖాతాల్లో ఐదేళ్లకు సంబంధించిన పీఎఫ్ బకాయిలు జమయ్యాయి. ఒక్కో కార్మికుడికి లక్ష రూపాయలకు పైగా పీఎఫ్ సొమ్ము అందడంతో కార్మికుల్లో ఆనందం వ్యక్తమైంది.

భారీ ర్యాలీతో కృతజ్ఞతలు....

ఐదేళ్ల నిరీక్షణకు తెరదించి తమ కుటుంబాల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపేందుకు మంగళవారం మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. లక్ష్మీ థియేటర్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖలను మర్యాదపూర్వకంగా కలిశారు. గజమాలతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు, వారి కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఈ సందర్భంగా కార్మికులు పేర్కొన్నారు. తమ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,



కార్పొరేటర్ తూముల నరేష్, మున్సిపల్ కార్మికుల గౌరవ అధ్యక్షుడు, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ కార్మికుల అధ్యక్షుడు కొయ్యల వెంకటి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ నవంబర్ 10 ప్రజా జ్యోతి మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని రెబ్బెన మండలం నంబాల గ్రామంలో ఇంద్ర మహిళా శక్తి సమాఖ్య ఆధ్వర్యంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా ప్రతిరోజూ సుమారు 10 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి విక్రయించడం ద్వారా యూనిట్‌కు 3.31 రూపాయల చొప్పున ఆదాయం సమకూరుతుందని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో భారీ సామర్థ్యం కలిగిన సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సంఘాల ఆర్థిక బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు. సోలార్ ప్యానెళ్లపై దుమ్ము, ధూళి పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని, ప్యానెళ్ల శుభ్రతకు నిరంతరంగా నీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా ప్లాంట్ పరిసరాలలో రెండు బోర్లు వేయించాలని తెలిపారు. ప్లాంట్‌కు విద్యుత్ పరికరాలు, నిర్వహణ సామగ్రి, వాహనాలు సులభంగా చేరుకునే విధంగా రహదారికి అవసరమైన మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దాలని సూచించారు. నిర్దేశిత సామర్థ్యానికి అనుగుణంగా నిరంతర విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ప్లాంట్ నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని,




మహిళా సమాఖ్యకు నిరంతర ఆదాయం సమకూరే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళా సంఘాలు సంప్రదాయ పొదుపు, రుణ కార్యకలాపాలకే పరిమితం కాకుండా సౌర విద్యుత్ ఉత్పత్తి వంటి ఆదాయాన్ని సమకూర్చే భారీ ప్రాజెక్టులను చేపట్టడం అభినందనీయమని, ఇటువంటి ప్రాజెక్టుల ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావడంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో పునరుత్పాదక ఇంధన వినియోగం పెంపొందుతుందని తెలిపారు. సోలార్ ప్యానెళ్లను, విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థను, ప్లాంట్ నిర్వహణకు సంబంధించిన ఇతర సదుపాయాలను పరిశీలించారు. ప్లాంట్‌కు వెళ్లే రహదారి దెబ్బతిని వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండటాన్ని గమనించి, ప్లాంట్ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఉత్తమ్ జాదే, ఇంద్ర, గౌతమి, జంగుబాయి, తిర్యాణి, ఆసిఫాబాద్ మండల సమాఖ్యలకు చెందిన మహిళా శక్తి సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని ఆసుపత్రిలోనూ సింగరేణి మెడికల్ బోర్డు

కార్మికులకు వైద్య ఇబ్బందులు దూరం..

కారుణ్య నియామకాల ప్రక్రియకు మరింత వెసులుబాటు

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కాలరీస్ కంపెనీలో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ విధులు నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్న కార్మికులకు మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి, నిబంధనల ప్రకారం అన్‌ఫిట్‌గా ప్రకటించే విధానంలో యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కొత్తగూడెంలోని ప్రధాన ఆసుపత్రిలో మాత్రమే నిర్వహిస్తున్న మెడికల్ బోర్డు సేవలను ఇకపై గోదావరిఖని (రామగుండం) ఏరియా ఆసుపత్రిలోనూ అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.





కారుణ్య నియామకాల ద్వారా కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశాలు

తెలంగాణలో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సింగరేణిలో మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా అన్‌ఫిట్ అయిన కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగ అవకాశాలు కల్పించే విధానం ప్రారంభమైంది. సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ విధానాన్ని కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా అర్హులైన కార్మికులు మెడికల్ బోర్డు ద్వారా అన్‌ఫిట్‌గా ప్రకటించబడినట్లయితే నిబంధనల ప్రకారం వారి కుమారుడు, కుమార్తె లేదా అల్లుడికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నారు. అయితే మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం దరఖాస్తు చేసుకునే కార్మికుడికి కనీసం రెండేళ్లకు పైగా సర్వీసు మిగిలి ఉండాలనే నిబంధన అమల్లో ఉంది. ఈ అర్హతలకు అనుగుణంగా మెడికల్ బోర్డు వైద్య పరీక్షలు నిర్వహించి తదుపరి ప్రక్రియను చేపడుతుంది.

దూర ప్రాంతాల కార్మికులకు తప్పనున్న ప్రయాణ ఇబ్బందులు

ఇప్పటివరకు మెడికల్ బోర్డు ప్రక్రియ మొత్తం కొత్తగూడెంలోని ప్రధాన ఆసుపత్రిలోనే నిర్వహిస్తుండటంతో బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని శ్రీరాంపూర్, మందమర్రి, రామకృష్ణాపూర్, గోలేటి ప్రాంతాలతో పాటు రామగుండం రీజియన్‌కు చెందిన అర్హులైన కార్మికులు అక్కడికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పటికే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ సుదూర ప్రయాణాలు చేయాల్సి రావడంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. వైద్య పరీక్షల కోసం కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లడం కూడా భారంగా మారేది.

గోదావరిఖనిలో ఏర్పాటు నిర్ణయంతో కార్మికులకు ఊరట

ఈ నేపథ్యంలో గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో కూడా మెడికల్ బోర్డు నిర్వహించాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయించడం కార్మికులకు ఊరటనిచ్చే అంశంగా మారింది. ఇకపై ప్రతి నెలా కొత్తగూడెం, రామగుండం ఏరియా ఆసుపత్రుల్లో మెడికల్ బోర్డు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనివల్ల బెల్లంపల్లి, రామగుండం రీజియన్ల పరిధిలోని అర్హులైన కార్మికులకు వైద్య పరీక్షలు చేయించుకోవడం సులభతరం కానుంది. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు దూర ప్రయాణాల భారం తగ్గడంతో పాటు ఆర్థికంగా కూడా ఉపశమనం లభించనుంది. మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా లభించే ఉద్యోగ అవకాశాల ప్రక్రియ కూడా మరింత సౌకర్యవంతంగా మారనుంది.

యాజమాన్యానికి, ప్రభుత్వానికి కార్మికుల కృతజ్ఞతలు

గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో మెడికల్ బోర్డు సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే నిర్ణయంపై సంబంధిత కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల ఇబ్బందులను గుర్తించి వైద్య సేవలను మరింత చేరువ చేసిన సింగరేణి యాజమాన్యానికి, ఇందుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ నిర్ణయం తమతో పాటు తమ కుటుంబ సభ్యులకు ఎంతో మేలు చేస్తుందని కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు .

ఎఫ్ఎల్ఎన్‌లో వంద శాతం అభ్యసన ఫలితాలే లక్ష్యం

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రగతిని సమీక్షించాలి : కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్, నవంబర్ 10 ప్రజా జ్యోతి ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం ద్వారా వంద శాతం అభ్యసన ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారితో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మిషన్ వంద శాతం లెర్నింగ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తనిఖీ బృందాలు క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ మిడ్‌లైన్ అసెస్‌మెంట్‌లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలను పెంపొందించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. నాణ్యమైన విద్య అందించడంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, స్థానిక సంస్థల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్యానెల్ తనిఖీ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్‌కు ఎంపీ వంశీకృష్ణ బహిరంగ సవాల్

కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీ కింద నిలబడి పంపులు ఆన్ చేయించాలి

ఇది ఎల్‌నినో ప్రభావంతో వచ్చిన కరువు కాదు.. కేసీఆర్ తెచ్చిన కరువు

కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి



మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితులకు ఎల్‌నినో ప్రభావమే కారణమని చెప్పడం సరికాదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో జరిగిన వైఫల్యాలే ప్రస్తుత పరిస్థితులకు ప్రధాన కారణమని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ విమర్శించారు. మంగళవారం పెద్దపల్లిలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

కేసీఆర్ తెచ్చిన కరువు ఇది

ఎల్‌నినో ప్రభావంతో కరువు వచ్చిందని చెప్పడం ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో జరిగిన లోపాలు, ప్రజాధనం దుర్వినియోగం కారణంగానే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని ఆరోపించారు. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టు నేడు నిరుపయోగంగా మారే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

కేటీఆర్‌కు బహిరంగ సవాల్

మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని ఎంపీ వంశీకృష్ణ విమర్శించారు. పంపులు ఆన్ చేయాలని, ప్రాజెక్టును తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. బ్యారేజీ భద్రతపై జాతీయ డ్యామ్ సేఫ్టీ నిపుణులు, సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి భద్రతా ధ్రువీకరణ ఇవ్వడం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. బ్యారేజీకి అవసరమైన మరమ్మతులు చేపట్టి, నిపుణుల నుంచి పూర్తి భద్రతా ధ్రువీకరణ వచ్చే వరకు పంపులు ఆన్ చేయడం ప్రమాదకరమన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు సూటిగా సవాల్ విసురుతూ.. మేడిగడ్డ బ్యారేజీపై అంత నమ్మకం ఉంటే మీరే అక్కడికి వచ్చి, కుంగిపోయిన బ్యారేజీ కింద నిలబడి పంపులు ఆన్ చేయించాలన్నారు. బ్యారేజీకి ఎలాంటి ప్రమాదం లేదని ధైర్యంగా చెబుతున్నప్పుడు ఆ ధైర్యాన్ని చేతల్లో చూపించాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

ప్రజల భద్రతే ముఖ్యం

ప్రజాధనంతో నిర్మించిన భారీ ప్రాజెక్టుల విషయంలో రాజకీయ ప్రయోజనాల కంటే ప్రజల భద్రతకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. జాతీయ స్థాయి నిపుణులు పూర్తిస్థాయిలో పరిశీలించి భద్రతపై స్పష్టమైన ధ్రువీకరణ ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు వినియోగంపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రాజెక్టు వైఫల్యాలకు బాధ్యత వహించాల్సింది పోయి, ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం తగదని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు.

పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న జీవో 76 పునరుద్ధరణ

సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు ఇంటి పట్టాల పంపిణీ

బెల్లంపల్లి అభివృద్ధికి ఎంపీ లాడ్స్ నుంచి రూ.25 లక్షలు కేటాయింపు

ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం సమీపంలో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న డివైడర్ నిర్మాణ పనులకు ఎంపీ, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని 33వ వార్డులో సింగరేణి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న లబ్ధిదారులకు జీవో 76 కింద మంజూరైన ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న జీవో 76ను కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో పునరుద్ధరించడం జరిగిందన్నారు. దీంతో సింగరేణి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న పేదలకు ఇంటి పట్టాలు అందించే అవకాశం కలిగిందని, వారికి పట్టాల పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూ.45 లక్షలతో డివైడర్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు . బెల్లంపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం తన ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ. 25 లక్షలు కేటాయించినట్లు ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, పనులను గుర్తించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని బెల్లంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించి అధికారులతో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, పెండింగ్ దరఖాస్తులు, అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నంబర్ 76, 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తులు, భూ భారతి కార్యక్రమం, భూముల రీ-సర్వే, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జి.ఓ. నం. 76, 58, 59 లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి,





పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు మంజూరు చేసేందుకు అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకొని, ప్రజలకు సంబంధించిన సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు







ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.3 కోట్ల పీఎఫ్ బకాయిల చెల్లింపు

131 మంది కార్మికులకు ఆర్థిక భరోసా

లక్ష్మీ థియేటర్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీ

ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, సురేఖకు ఘన సన్మానం

మంచిర్యాల, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్న మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు నస్పూర్ విభాగానికి చెందిన మున్సిపల్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి, వారి కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా కృషి చేసిన ఎమ్మెల్యేను కార్మికులు ఘనంగా సన్మానించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ విభాగానికి చెందిన 131 మంది మున్సిపల్ కార్మికులకు ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) బకాయిల చెల్లింపుతో పాటు ఉద్యోగులకు ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) సౌకర్యాల కల్పన కోసం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ క్రమంలో గత మే 1వ తేదీన మేడే సందర్భంగా కార్మికులకు సంబంధించిన రూ.3 కోట్ల పీఎఫ్ బకాయిల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఆయన చేసిన కృషి ఫలితంగా అక్టోబర్ 20వ తేదీన 131 మంది మున్సిపల్ కార్మికుల బ్యాంకు ఖాతాల్లో ఐదేళ్లకు సంబంధించిన పీఎఫ్ బకాయిలు జమయ్యాయి. దీంతో ఒక్కొక్క కార్మికుడికి లక్ష రూపాయలకు పైగా పీఎఫ్ సొమ్ము అందింది. ఐదేళ్లుగా తమకు రావాల్సిన పీఎఫ్ బకాయిల కోసం ఎదురుచూస్తున్న కార్మికుల నిరీక్షణకు తెరదించి, వారి కుటుంబాల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు కృతజ్ఞతలు తెలిపేందుకు మంగళవారం మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. లక్ష్మీ థియేటర్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిద్దరికీ గజమాలతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, తమ చెమట చుక్క విలువను గుర్తించి, తమ కష్టాన్ని తన బాధ్యతగా భావించి, తమ కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించిన నాయకుడు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అని కొనియాడారు. ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ బకాయిలు తమ ఖాతాల్లో జమ కావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. తమ సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్యే చూపిన ప్రత్యేక చొరవను ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు .అధికారం అనేది కేవలం పదవుల కోసం కాకుండా ప్రజలకు, ముఖ్యంగా కష్టపడి పనిచేసే కార్మికులకు అండగా నిలబడటానికేనని ఎమ్మెల్యే తన చర్యల ద్వారా నిరూపించారని కార్మికులు అభిప్రాయపడ్డారు. కార్మికుల కష్టాల్లో తోడుగా నిలుస్తూ, వారి కన్నీటిలో భాగస్వామిగా ఉంటూ, వారి సంక్షేమానికి ముందడుగు వేసే నాయకుడిగా ప్రేమ్ సాగర్ రావును అభివర్ణించారు. మున్సిపల్ కార్మికుల పక్షపాతిగా, వారి శ్రమకు తగిన గుర్తింపు ఇచ్చే ప్రజా నాయకుడిగా ఆయనను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మున్సిపల్ కార్మికుల గౌరవ అధ్యక్షులు, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ కార్మికుల అధ్యక్షులు కొయ్యల వెంకటి, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశ వేడుక.. లబ్ధిదారుల ఇంట ఆనందాల వెలుగులు

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు కోటపల్లి మండలం పిన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకను ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన తనుగుల సంపత్ ఇంటి వద్ద కళా ఇంద్రమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిన్నారం గ్రామ సర్పంచ్ పొన్నాల తిరుపతి, మంచిర్యాల జిల్లా డీసీసీ కార్యదర్శి కొండు వెంకటేశం, గ్రామ కార్యదర్శి మధుకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, పొన్నాల రాజబాబు, వార్డు సభ్యుడు చెన్నం రాజబాపు, సుంకే సంతోష్ తదితరులు పాల్గొని నూతన గృహ యజమానులకు



శుభాకాంక్షలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటిని పొందిన లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. తమ చిరకాల స్వప్నం నెరవేరడంతో లబ్ధిదారులు ఇంటి ముందు దీపాలు వెలిగించి దీపావళి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు సొంతింటి కల సాకారం కావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

భోరాజ్ మండల్ ఎంపీడీవోని సన్మానించిన గ్రామపంచాయతీ సర్పంచ్, సిబ్బంది

బోరజ్, నవంబర్ 10,(ప్రజా జ్యోతి) అదిలాబాద్ జిల్లా బోరజ్ మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి సునీ త ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో ఉమ్మడి నారాయణను గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో సెర్ప్ ఏపీఎం మాధవ్, పంచాయితీ వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో అర్హులైన పెన్షన్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్ వెరిఫికేషన్ చేశారు. వారి వెంట



సర్పంచ్,పంచా యతీ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

వికసిత్ భారత్ ఎదగడానికి యూత్ ముందుకు రావాలి



ఎంపి గోడం నగేష్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో యూత్ పార్లమెంట్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10,(ప్రజా జ్యోతి) వికసిత్ భారత్ గా ఎదగ డానికి యువత ముందుకు రావాలని ఆదిలాబాద్ పార్ల మెంటు సభ్యులు గోడం నగే ష్ పిలుపు నిచ్చారు.అదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ఆదిలాబాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో ఏర్పాటు చేసిన వికసి త్ భారత్ యూత్ లీడర్ 20 27 యూత్ పార్లమెంట్ కా ర్యక్రమంలో పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా వందేమాతర గీతంతో ప్రా రంభమైన ఈ సమావేశం లో ఎంపీ మాట్లాడుతూ కేం ద్ర ప్రభుత్వం యసస్వీ ప్రధా ని నరేంద్ర మోడీ ఆధ్వర్యం లో భారతదేశము 2047 వ రకు వికసిత్ భారత్ గా ఎదగ డానికి యువత ముందుకు రావాలని, వ్యసనాలను విడనాడి అభివృద్ధి కొరకు అందరూ కలిసి రావాలని యువతకు



సూచించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ ఫాతిమా, యువ మోర్చా అధ్యక్షులు కల్లా సాయి ఉపాధ్యక్షులు బోండ్ల వెంకటస్వామి , మహేంద్ర యాదవ్, నాయకులు రవీంద్ర చారి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ మాట్లాడుతూయు వత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తుపై దృష్టి సారించాల ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూ చించారు. ఆదిలాబాద్ లోని ప్రభు త్వ ఆర్ట్స్ అండ్ కామ ర్స్ డిగ్రీ కళా శాలలో బుధవారం నిర్వహించిన 'వికసి త్ భారత్ యూత్ పార్లమెం ట్ -- యంగ్ లీడర్స్ డై లాగ్ 2027'లో భాగంగా 'నషా ముక్త్ యువ భారత్' కార్య క్రమానికి ఎమ్మెల్యే హాజరై విద్యార్థులను ఉద్దేశించి మా ట్లాడారు. మత్తు పదార్థాల నియంత్రణ, యువతలో అ వగాహన పెంపునకు కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమా లు నిర్వహిస్తోందని తెలి పా రు కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో కళాశాల ప్రి న్సిపల్ డాక్టర్ అతిక్ బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

అంకుసాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం: సర్పంచ్ టేకం గంగారం



ఆసిఫాబాద్, నవంబరు 10 ప్రజా జ్యోతి గ్రామంలో మౌలిక సదు పాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు అంకుసాపూర్ సర్పంచ్ టేకం గంగారం తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ఆధ్వర్యంలో ప్రారంభించారు. రహదారుల సమస్యలను పరిష్క రించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం లక్ష్మి, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాపర్తి మురళి, మాజీ ఎంపీటీసీ సీడం తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం రాజేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి మర్రి బాలు, వార్డు సభ్యుడు వెడమ సోము, గ్రామ అధ్యక్షుడు లింగయ్య, గ్రామ పటేల్ ఉప్రేపత్రు, బవునే నాందేవ్, దుర్గం హోక్టు, కవల్కర్ లక్ష్మణ్, పొదరి రాము తదితరులు పాల్గొన్నారు.

కాకా వెంకటస్వామి ఆశయ సాధనకు కృషి చేస్తాం

ప్రతి ఒక్కరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించడమే లక్ష్యం: ఎంపీ గడ్డం వంశీకృష్ణ

సోమనపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం



చెన్నూరు నియోజక వర్గం, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : విద్య ప్రతి ఒక్కరి హక్కు అనే కాకా వెంకటస్వా మి ఆశయా న్ని నెరవేర్చేం దు కు కృషి చేస్తున్నామని పెద్దపల్లి పా ర్లమెంట్ స భ్యుడు గడ్డం వంశీకృష్ణ అన్నారు. సమాజంలోని పేద, మధ్యతరగతి విద్యార్థు లందరికీ నా ణ్యమైన విద్యను సమానంగా అందించడమే లక్ష్యం గా విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలి పారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ మాట్లా డుతూ.. పాఠశాల లో ప్రస్తుతం 320 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తుండటం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగి పాఠశాల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందా లని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత ప్రతిపాదనలు సమర్పిస్తే పరిశీలించి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో, పూర్తి వివరాలతో సిద్ధం చేయాలి







జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణలో భాగంగా అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో, పూర్తి వివరాలతో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు సంబంధించి ప్రభుత్వ శాఖల వారీగా చేపట్టవలసిన అభివృద్ధి పనులు, నిర్వహణ పనులు, భూసేకరణ, విద్యుత్ ఛార్జీలు, ఇరిగేషన్ తదితర అవసరాలకు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో సిద్ధం చేయాలని తెలిపారు. అన్ని శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపులు, ప్రొవిజన్లకు సంబంధించిన వివరాలను తెలియజేయడంతో పాటు గ్రూపులలో కూడా షేర్ చేయడం జరిగిందని, సంబంధిత అధికారులు మరోసారి సమగ్రంగా పరిశీలించి ఏవైనా అంశాలు చేర్చవలసి ఉన్నా, ప్రతిపాదనలలో తప్పిపోయిన పనులు ఉన్నా వెంటనే వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రతి పనికి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సరైన అంచనాలు రూపొందించాలని, అంచనా వ్యయం కంటే తక్కువ మొత్తంతో ప్రతిపాదనలు పంపించి తరువాత అదనపు నిధుల కోసం ఇబ్బందులు సృష్టించవద్దని సూచించారు. ఇరిగేషన్ శాఖలో ఈ తరహా సమస్యలు తలెత్తుతున్నాయని, భూసేకరణ వంటి పనులకు సంబంధించి భూమి విస్తీర్ణం, ప్రస్తుత మార్కెట్ విలువ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన అంచనాలు రూపొందించాలని తెలిపారు. బడ్జెట్‌లో అవసరమైన ప్రొవిజన్ ఉన్నప్పుడే సంబంధిత పనులకు టోకెన్ జనరేట్ చేసి తదుపరి ప్రక్రియ చేపట్టడం సాధ్యమవుతుందని, కాబట్టి ఏ అంశం కూడా ప్రతిపాదనలలో మిస్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పనులు పూర్తయ్యాక బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదని, అవసరమైన అంశం మిస్ అయిందని తెలియజేస్తే సంబంధిత శాఖల నోడల్ అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి గతంలో వచ్చిన విద్యుత్ ఛార్జీలను ప్రాతిపదికగా తీసుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తగిన అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అదనంగా చేర్చవలసిన అంశాలపై సంబంధిత అధికారులు తమ పేరుతో మెమోరాండం సమర్పించి, అవసరమైన ప్రతిపాదనలను జత చేయవచ్చని తెలిపారు. చెన్నూర్ గోదావరి పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా సమీక్షిస్తూ, ఇప్పటికే ఎడమవైపు ఘాట్‌కు మంజూరైన పనులు, మరమ్మతులు, ఇతర సదుపాయాలను పరిశీలించి, కుడివైపు ఘాట్‌కు సంబంధించిన అవసరాలను సమగ్రంగా అంచనా వేయాలని సూచించారు. గతంలో ఆమోదించిన అంచనాలలో పొందుపరిచిన పనులు, మిగిలిన పనుల వివరాలను స్పష్టంగా పరిశీలించాలని, ఇరిగేషన్ శాఖలో మంచిర్యాల చెన్నూర్ డివిజన్లకు సంబంధించిన అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని, జిల్లా స్థాయి ఇరిగేషన్ అధికారి 2 డివిజన్ల అధికారులతో సంప్రదించి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ముఖ్యమైన పనుల సమీక్షలకు సంబంధిత శాఖల బాధ్యతాయుతమైన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఘాట్ల భద్రత, పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇప్పటికే ఉన్న నిర్మాణాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు, పటిష్టీకరణ పనులను గుర్తించాలని సూచించారు. పుష్కరాలు ప్రారంభమయ్యే సమయానికి ఘాట్లు సురక్షితంగా, వినియోగానికి అనువుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని పనులు, అవసరాలు, అదనపు ప్రతిపాదనలను మరోసారి పరిశీలించి అవసరమైన సమర్థనతో కూడిన వివరాలను వెంటనే సమర్పించాలని సంబంధిత పనులన్నింటిపై సమగ్ర సమీక్ష నిర్వహించి ఈ నెల 14వ తేదీలోగా ప్రతిపాదనల ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలో బాలాజీ ట్రేడర్స్, రవీందర్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ రఫతుల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. పచ్చి బియ్యం బ్యాగ్ ను 1 వేయి 352 రూపాయలు, బి.పి.టి. స్టీమ్ బియ్యం 1 వేయి 560 రూపాయలు, హెచ్.ఎం.టి. స్టీమ్ రకం బియ్యం బస్తా 1 వేయి 898 రూపాయలు, జైశ్రీరామ్ బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బోరిగాంలో గుస్సాడి నృత్యాల సందడి!

నేరడిగొండ నవంబర్ 10 (ప్రజాజ్యోతి):మండలంలోని బోరిగాం గ్రామంలో ఆదివాసీ సంప్రదాయ గుస్సాడి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ నివాసానికి విచ్చేసిన గుస్సాడి కళాకారులు తలపై నెమలి ఈకల కిరీటాలు, సంప్రదాయ వేషధారణతో డప్పులు, వాయిద్యాల నడుమ ప్రదర్శించిన నృత్యాలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ రాథోడ్ వినేష్ మాట్లాడుతూ, గుస్సాడి నృత్యాలు ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబమని కొనియాడారు మన పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఈ విలువైన కళారూపాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆధునిక కాలంలోనూ మన సంస్కృతికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గుస్సాడి కళాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గుస్సాడి కళాకారులు పాల్గొన్నారు.



హనుమాన్ దీక్షల స్వీకరణ



బోథ్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) మండలంలోని కౌట బి గ్రామంలో పూజారి పండరి పంతులు, గురు స్వామి బాపురెడ్డి ఆధ్వర్యంలో పలువురు భక్తులు హనుమాన్ దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా హనుమాన్ నామస్మరణ తో మారు మోగింది.

గో విజ్ఞాన్ రాష్ట్రస్థాయి పరీక్షకు నాగభూషణ పాఠశాల విద్యార్థుల ఎంపిక

బాసర నవంబర్ 10 (ప్రజా జ్యోతి) గో విజ్ఞాన్ రాష్ట్రస్థాయి పరీక్షకు బాసరలోని నాగభూషణ విద్యాల యానికి చెందిన 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. 6వ తరగతి నుంచి శ్రీతన్య, సౌందర్య, నైనిక, 7వ తరగతి నుంచి సింధూజ, ప్రసన్న, 8వ తరగతి నుంచి విజ్ఞేశ్వరి, గీతిక, మేఘన, కె. అద్విక; 9వ తరగతి నుంచి బి.అక్షర, డి. సౌజన్య రాష్ట్రస్థాయి పరీక్షకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ జారికోటే బాబురావు తెలిపారు. విద్యార్థులతో పాటు ఇందుకు సహకరించిన సంబంధిత ఉపాధ్యాయుడు మహేష్ ను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

గో విజ్ఞాన్ రాష్ట్రస్థాయి పరీక్షకు నాగభూషణ పాఠశాల విద్యార్థుల ఎంపిక

బాసర నవంబర్ 10 (ప్రజా జ్యోతి) గో విజ్ఞాన్ రాష్ట్రస్థాయి పరీక్షకు బాసరలోని నాగభూషణ విద్యాల యానికి చెందిన 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. 6వ తరగతి నుంచి శ్రీతన్య, సౌందర్య, నైనిక, 7వ తరగతి నుంచి సింధూజ, ప్రసన్న, 8వ తరగతి నుంచి విజ్ఞేశ్వరి, గీతిక, మేఘన, కె. అద్విక; 9వ తరగతి నుంచి బి.అక్షర, డి. సౌజన్య రాష్ట్రస్థాయి పరీక్షకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ జారికోటే బాబురావు తెలిపారు. విద్యార్థులతో పాటు ఇందుకు సహకరించిన సంబంధిత ఉపాధ్యాయుడు మహేష్ ను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలను వివరించిన సర్పంచ్ బొడ్డు దత్తాత్రేయ



సిరికొండ నవంబర్ 10 (ప్రజా జ్యోతి) సిరికొండ గ్రామ పంచాయతీలో ఉన్న జాగరుగూడా గ్రా మాన్ని సందర్శించి న గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రేయ ఆదివాసుల సంస్కృతి, సం ప్రదాయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆదివాసులు తరతరాలుగా ఆచరిస్తున్న ఆచారాలు, సంప్రదాయాలు, వారి జీవన విధానం, ప్రత్యేక పండుగలు, సాంస్కృతిక విశేషాలను తెలియజేశారు. ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆదివాసీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాడ నెంబర్ సందీప్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రాజన్న కృష్ణయ్య నాయకులు పాల్గొన్నారు

లఖంపూర్‌లో దండారి సంబరాలు..

--ఆదివాసీలకు ఆర్థిక సహాయ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే!



నెరడిగొండ, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): తెలంగాణలో గిరిజను ల సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రోత్సహించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని లఖంపూర్ గ్రామంలో దండారి ఉత్సవాల నిర్వహణ నిమిత్తం మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను ఆయన ఐటీడీఏ పీవోతో కలిసి ఆదివాసీలకు అందజేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదివాసీల ఆచార వ్యవహారాలు, దండారి వంటి ప్రాచీన సంప్రదాయ కళారూపాలను భావితరాల కు అందించాలనే సత్సంకల్పంతో గత ప్రభుత్వం విశేష ప్రోత్సా హక చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. గిరిజనుల సంస్కృతి మన తెలంగాణ సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమని పేర్కొన్నారు దండారి ఉత్సవాలు ఆదివాసీల ఐక్యతకు, గొప్ప కళా వైభవానికి ప్రతీకలని కొనియాడారు. గిరిజన సంప్రదాయాల పరిరక్షణకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశ వేడుక.. లబ్ధిదారుల ఇంట ఆనందాల వెలుగులు

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం



చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 8 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు కోటపల్లి మండలం పిన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకను ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన తనుగుల సంపత్ ఇంటి వద్ద కళా ఇంద్రమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిన్నారం గ్రామ సర్పంచ్ పొన్నాల తిరుపతి, మంచిర్యాల జిల్లా డీసీసీ కార్యదర్శి కొండు వెంకటేశం, గ్రామ కార్యదర్శి మధుకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, పొన్నాల రాజబాబు, వార్డు సభ్యుడు చెన్నం రాజబాపు, సుంకే సంతోష్ తదితరులు పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటిని పొందిన లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. తమ చిరకాల స్వప్నం నెరవేరడంతో లబ్ధిదారులు ఇంటి ముందు దీపాలు వెలిగించి దీపావళి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. సొంతింటి కల సాకారం కావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ



రామకృష్ణాపూర్,నవంబర్ 10 (ప్రజా జ్యోతి): క్యాతనపల్లి మున్సి పాలిటీ 10వ వార్డుకు చెందిన క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంట్రా క్ట్ కార్మికుడు మెరుగు విష్ణు ఇంట్లో బాణసంచా నిప్పురవ్వలు పడటంతో ఒక గది పాక్షికంగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. జరిగిన నష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరిహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రం శ్రీనివాస్, పనాస రాజు, ఏల్పుల సత్యనారాయణ, ఏల్పుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ క్షుణ్ణంగా జరపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 10 ,(ప్రజాజ్యోతి)చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ క్షుణ్ణంగా జరగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పింఛను దరఖాస్తుల వివరాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. అర్హులందరికీ పింఛన్ వచ్చేలా చూడాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు పింఛన్లు మంజూరు కాకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పరిశీలన జరపాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయికి వెళ్ళి పారదర్శకంగా సరిచూడాలని సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు, వయోవృద్ధులు, వితంతు వులు, ఇతర కేటగిరీల వారీగా వచ్చిన వివరాలను, ఆధార్, రేషన్ కార్డు తదితర ధ్రువీకరణ పత్రాలను నిశితంగా తనిఖీ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దరఖాస్తుల పరిశీలనలో ఎటువంటి సందేహాలు ఉన్న పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సోనాల మండలంలో జోరుగా 'చేయూత' పెన్షన్ల సర్వే



సోనాల, నవంబర్ 10 (ప్రజాజ్యోతి):సోనాల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సామాజిక భద్రతా పెన్షన్లలో భాగంగా 'చేయూత' పెన్షన్ల సర్వే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా చేరవేయాలనే లక్ష్యంతో అధికారులు ఈ ప్రత్యేక సర్వేను చేపట్టినట్లు తెలుస్తోంది.మండలంలోని సోనాలతో పాటు చింతల్ బోరి, సాకేర, పార్డి బి, పార్డి కే, ఘన్ పూర్, మహాదు గూడ, వజ్జర్, కేశవ్ గూడా, కోట కే తదితర గ్రామాల్లో ఎంపీడీవో రత్నాకర్ రావు మరియు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు ఇంటింటా తిరిగి సర్వే నిర్వహిస్తున్నారు. గతంలో ఉన్న లబ్ధిదారుల వివరాలతో పాటు, కొత్తగా పెన్షన్లకు అర్హత పొందే వారి దరఖాస్తులను పరిశీలిస్తున్నారు.

టోల్ వసూళ్లపై శ్రద్ధ.. ప్రయాణికుల భద్రతపై నిర్లక్ష్యం!

--కుప్టి అండర్ బ్రిడ్జి వద్ద అంధకారం.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాహనదారుల ప్రయాణం!



నేరడిగొండ నవంబర్ 10 (ప్రజాజ్యోతి): నేషనల్ హైవే 44 పై గల కుప్టి అండర్ బ్రిడ్జి వద్ద వెలుతురు లేక ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆదిలాబాద్ – నిర్మల్ మార్గంలో అత్యంత కీలకమైన ఈ కూడలి గుండా ప్రతినిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే, ఇక్కడ కనీస వెలుతురు సౌకర్యం కూడా కల్పించక పోవడంపై స్థానిక ప్రజలు, వాహనదారులు కేఎన్ఆర్ కంపెనీ యాజమాన్యం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టోల్ వసూళ్లపై ఉన్న శ్రద్ధ... నిర్వహణపై ఏదీ టోల్ ప్లాజాల వద్ద రుసుములు వసూలు చేయడంపై చూపే శ్రద్ధ, ప్రయాణికుల భద్రత మరియు కనీస సౌకర్యాల కల్పనపై కేఎన్ఆర్ కంపెనీ చూపకపోవడం శోచనీయమని ప్రయాణికులు మండిపడుతు న్నారు. నిబంధనల ప్రకారం హైవే నిర్వహణను సక్రమంగా చేపట్టాల్సి ఉన్నప్పటికీ, నేషనల్ హైవే అధికారులు పట్టించుకోక పోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఘోరమైన చీకటి కారణంగా ఈ మార్గంలో భయం భయంగా ప్రయాణించాల్సి వస్తోందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, చీకటిగా మారిన ఈ కూడలి వద్ద వెంటనే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేనిపక్షంలో నేషనల్ హైవేపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

ఆదివాసీల పండుగ అద్భుతమైనది

-ఆడే గజేందర్



బోథ్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి) ఆదివాసీల ప్రకృతితో మమేకమైన దండారి ఉత్సవాల పండుగ అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోథ్ మండలంలోని నాగపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన ఆదివాసీల ఆరాధ్య పండుగైన దండారి గుస్సాడి ఉత్సవాల ముగింపులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు ఎంతో పవిత్రమైన పండుగ దండారి అని పేర్కొన్నారు. విశిష్టతను కలిగి సంస్కృతి సాంప్రదాయాలు కలబోతగా సమ్మిళితమై ప్రకృతి పవిత్రత ను కలిగిన పండుగ గుస్సాడీ అని తెలిపారు. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేరుగు భోజన్న, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అచ్యుత్ రెడ్డి, విజయరాజా రెడ్డి, వినయ్ రెడ్డి, అభి రెడ్డి, ఇంద్రారెడ్డి, రహీమోద్దీన్, నాగపూర్ గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థాన 42వ బ్రహ్మోత్సవాల

గోడ ప్రతులను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్



ఖానాపూర్ నవంబర్ 10(ప్రజా జ్యోతి) ఉత్తర వాహిని పవిత్ర గోదావరి గౌతమి నది తీరాన గల నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న 42వ వార్షిక బ్రహ్మోత్సవాల గోడ ప్రతులను ఖానాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్ మంగళవారం సాయంత్రం బాలయ్య పురోహితులు వేద పండితులు చక్రపాణి నరసింహా మూర్తి ప్రత్యేక పూజ అనంతరం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్ మాట్లాడుతూ, స్వామివారి 42వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల నవంబర్ 20శుక్రవారం నుండి నవంబర్ 25 బుధవారం వరకు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అడ్డగట్ల రాజన్న నిమ్మల రమేష్ , కోశాధికారి ఉషకుల సుధాకర్, ఉపాధ్యక్షులు లింగాల రాములు, రాం భీమన్న, సంయుక్త కార్యదర్శి నడిమధ్ల రమేష్, లింగాల లక్ష్మణ్, యూత్ అధ్యక్షులు కుందారపు లక్ష్మీనారాయణ తిమ్మాపూర్ వీడీసీ అధ్యక్షులు బిసి రాజన్న ,ఆత్మ కమిటీ అధ్యక్షులు తోట సత్యం, కౌన్సిలర్ గుమ్ముల అశోక్ గొర్రె గంగాధర్ మెస సతీష్ బండపెల్లి ప్రకాష్గౌడ్ , హిందూ ఉత్సవ సమితి అల్లాడి వెంకటేశ్వర్లు రాచమల్ల రాజశేఖర్, బీసీ రమేష్,ఆనంద్, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లమ ఇక్బాల్ జయంతి వేడుకలు.



నిర్మల్ టౌన్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) ప్రముఖ ఉర్దూ భాష కవి అల్లమ ఇక్బాల్ జయంతిను పురస్కరించుకొని నిర్మల్ పట్టణంలో మంగళవారం అల్లమ ఇక్బాల్ సంక్షేమ సంఘం సభ్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉర్దూ భాషలో తమదైన శైలి వేసి నేడు ప్రపంచంలో ప్రత్యేక స్థానం పొందిన మహానీయుడని కొనియాడారు. అల్లమ ఇక్బాల్ వెల్ఫేర్ యూత్ అధ్యక్షులు సయ్యద్ అమీన్, ఉపాధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్, జనరల్ సెక్రటరీ అన్వార్ ఖాన్, జాయింట్ సెక్రటరీ మొహమ్మద్ జఫర్, ఉస్మాన్ అలీ, కలీం అలీ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

గులాబీ మయమైన నిర్మల్ జిల్లా కేంద్రం

నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు గర్జన

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక

భారీ బహిరంగ సభ



ఖానాపూర్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయిన అభివృద్ధి చేసిందేమీ లేదని ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భారత రాష్ట్ర సమితి రైతుల పక్షాన నిలిచి రైతు గర్జన సభను నిర్వహిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కొడుతుంది ఈ నేపథ్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో బుధవారం రైతు గర్జన సభను ఏర్పాటు చేసింది ఈ సభకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు కేటీఆర్ రానున్నారు నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో భారీ బహిరంగ సభను నేడు నిర్వహిస్తున్నారు ఈ బహిరంగ సభ సందర్భంగా నిర్మల్ పట్టణమంతా గులాబీమయం అయ్యింది ఎక్కడ చూసినా భారీ కటౌట్లు ఫ్లెక్సీలు తోరణాలతో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసి తమ ఉత్సాహాన్ని ప్రతిభంభించారు ఈ సభ విజయవంతం అయ్యేందుకు మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాజీ ఎంపీ బాల్క సుమన్ బోథ్ ఎమ్మెల్యే అనిల్జాదవ్ నిర్మల్ బి ఆర్ఎస్ ఇంచార్జ్ రామ్ కిషన్ రెడ్డి తో పాటు ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయకులు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు భారీ బహిరంగ సభ జరిగే ఎన్టీఆర్ మినిస్టర్ మినీ స్టేడియం వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు నేడు నిర్మల్ లో జరిగే రైతు గర్జన బహిరంగ సభకు నిర్మల్ జిల్లాతో పాటు ఆదిలాబాద్ జిల్లా నిజామాబాద్ జిల్లా మంచిర్యాల జిల్లాల నుంచి రైతులను పార్టీ శ్రేణులను పెద్ద తరలించనున్నారు ఈ బహిరంగ సభ ద్వారా రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వానికి రైతుల పరిస్థితిని తెలియజేసేందుకు కేటీఆర్ ఆధ్వర్యంలో సభను నిర్వహిస్తున్నారు రైతు గర్జన సభకు అన్ని వర్గాల ప్రజలు రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ నేతలు కోరుతున్నారు ఈ భారీ బహిరంగ సభ కు కేటీఆర్ బుధవారం మధ్యాహ్నం హైదరాబాదులోని తన నివాసమైన నార్సింగ్ నుంచి ఒంటిగంటకు బయలుదేరి సాయంత్రం నాలుగు గంటలకు బాల్కొండ చేరుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీ బ్రేక్ తీసుకొని సాయంత్రం ఐదు గంటలకు నిర్మల్ సభలో పాల్గొననున్నారు కేటీఆర్ రాక సందర్భంగా స్థానిక సోన్ గోదావరినది వద్ద పార్టీ శ్రేణులు భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేశారు

రైతులకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయాలి

జిల్లాలో బ్యాంకింగ్ సేవలను విస్తరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణ సదుపాయాలు కల్పించాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి): జిల్లాలో బ్యాంకింగ్ సేవలను విస్తరించి, బ్యాంకింగ్ సదుపాయాలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు ఆర్థిక సేవలను చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ నటరాజ్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి.ఓ శ్రీనివాస్ వెన్న, నాబార్డ్ డి.డి.ఎం. వీరభద్రుడు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రితేష్, ఎ.డి.సి.సి. సి.ఈ.ఓ. విశ్వేశ్వర్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా తలసరి ఆదాయం, పారిశ్రామిక రంగం, మైనింగ్ వంటి రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. బ్యాంకింగ్ సదుపాయాలు తక్కువగా ఉన్న ప్రాంతాలు, బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని ప్రాంతాలు, ప్రత్యేకించి పి.వి.టి.జి. జనాభా నివసించే ప్రాంతాలలో ఆర్థిక సమ్మిళితాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని, ఈ క్రమంలో గుర్తించిన 135 ప్రాంతాలతో పాటు మరో 400కు పైగా ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవల విస్తరణకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు ప్రైవేట్ రంగ బ్యాంకులు ఆర్థిక సమ్మిళిత బాధ్యతను స్వీకరించి సేవలను విస్తరించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగం నష్టపోయే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను కల్పించే అనుబంధ వ్యవసాయ రంగ కార్యకలాపాలను ప్రోత్సహించాలని, రైతులకు మరింత అండగా బ్యాంకింగ్ సేవలు అందించాలని, కరువు పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ, అనుబంధ దీర్ఘకాలిక రుణాలను రీ షెడ్యూల్ చేసి రైతులకు అందించాలని, అవసరం ఉన్న రైతులకు అర్హతలను పరిశీలించి అదనపు రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు, ఇతర స్వల్పకాలిక రుణాలకు అర్హత కలిగిన రైతుల దరఖాస్తులను సానుకూల దృక్పథంతో పరిశీలించి రుణ సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కరువు పరిస్థితుల కారణంగా రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఆర్.బి.ఐ, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ, సంబంధిత బ్యాంకుల మార్గదర్శకాల ప్రకారం స్వల్పకాలిక పంట రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా పునర్వ్యవస్థీకరించే చర్యలు చేపట్టాలని సూచించారు. తద్వారా రైతులకు రుణ చెల్లింపులలో వెసులుబాటు కలిగి, తిరిగి ఆర్థికంగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రుణాల చెల్లింపులు, రీపేమెంట్ తదితర అంశాలలో సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత బ్యాంకర్లు, సెర్ప్, మెప్మా సిబ్బంది సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రుణాల వసూళ్లు, ఇతర సమస్యల విషయంలో ఇబ్బందులు ఎదురైతే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సహకారం అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బ్యాంకులు ఆర్థికంగా ఆరోగ్యకరంగా ఉండటంతో పాటు, మంచి క్రెడిట్ చరిత్ర కలిగిన వ్యక్తులు, కష్టపడి పనిచేసి వ్యాపారాలను అభివృద్ధి చేసుకునే సామర్థ్యం ఉన్న సంస్థలకు రుణాలు అందించాలని సూచించారు. రుణ దరఖాస్తులను తిరస్కరించే సందర్భంలో స్పష్టమైన కారణాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, తిరస్కరణకు గల కారణాలు తెలియజేస్తే వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యా రుణాలు, ఇతర అవసరాల కోసం రుణాలు కోరే విద్యార్థులు, అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వ విధానాలు, నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వృత్తి విద్యా కోర్సులు అభ్యసించాలనుకునే విద్యార్థులకు రుణ సదుపాయాలు కల్పించి వారి భవిష్యత్తుకు తోడ్పడాలని తెలిపారు. బ్యాంకులు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించడంతో పాటు, వ్యాపార ప్రతినిధుల సేవలను కొనసాగించి మరింత పెంచాలని సూచించారు. బి.సి. కేంద్రాలను మూసివేయకుండా, బ్యాంకింగ్ సదుపాయాలు లేని ప్రాంతాలలో వాటి సంఖ్యను పెంచాలని తెలిపారు. జిల్లాలో కేవలం ఒకటి, రెండు శాఖలతోనే పరిమితమై వ్యాపారాన్ని విస్తరించాలని భావిస్తే ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధ్యం కాదని, గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు బ్యాంకింగ్ సేవలను విస్తరించడం ద్వారా ప్రజలకు ప్రయోజనం కలగడంతో పాటు బ్యాంకులకు డిపాజిట్లు, ఇతర వ్యాపార అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. జిల్లాలోని బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ప్రజలు, రైతులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపార సంస్థలు, ఇతర వర్గాలకు మెరుగైన ఆర్థిక సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు నమోదుకు మరో అవకాశం

ఈ నెల 21 వరకు దరఖాస్తులకు గడువు

అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ హరిత



ఆసిఫాబాద్, నవంబర్ 10 ప్రజా జ్యోతి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఎ.ఎస్.డి.డి. జాబితాలో ఉన్న అర్హులైన ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు ఓటరు నమోదుతో పాటు జాబితాలో అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకునేందుకు గడువు ఉందని వెల్లడించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మ్యాపింగ్ ప్రక్రియ, తదుపరి పరిశీలనలో వివిధ కారణాలతో ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులందరికీ అవకాశం కల్పించినట్లు చెప్పారు. తుది పరిశీలనకు పది రోజులు మాత్రమే సమయం ఉన్నందున అర్హులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, రెండు చోట్ల ఓటరుగా నమోదైన వారి వివరాలతో కూడిన జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. జాబితాల్లో పొరపాట్లు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిదిద్దాలని సూచించారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులు సంబంధిత ఫారంతో పాటు అనుబంధ పత్రాలు అనెక్సర్-బి, అనెక్సర్-సి జతచేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.నిర్ణీత సమయంలో ఫారం సమర్పించలేకపోయిన వారు కొత్త ఓటరు నమోదుకు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, చిరునామా మార్పుల కోసం అనెక్సర్-సి సమర్పించాలని వివరించారు. ఎన్యుమరేషన్ ఫారం పోగొట్టుకున్న వారు తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)ను సంప్రదించి కొత్త ఫారం పొందవచ్చన్నారు. ఓటర్ల సేవా పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా గడువులోగా పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల పనులకు పక్కా అంచనాలతో బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

చెన్నూరు పుష్కర ఘాట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.. అధికారులకు కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం

చెన్నూరు, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): గోదావరి పుష్కరాలు–2027 నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో, పూర్తి వివరాలతో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డీసీపీ ఎ.భాస్కర్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములుతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాలకు సంబంధించి శాఖల వారీగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, నిర్వహణ పనులు, భూసేకరణ, విద్యుత్ ఛార్జీలు, ఇరిగేషన్ తదితర అవసరాలకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించాలని తెలిపారు. అన్ని శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపులు, బడ్జెట్ ప్రొవిజన్ల వివరాలను ఇప్పటికే తెలియజేయడంతో పాటు సంబంధిత గ్రూపుల్లో కూడా పంపించడం జరిగిందన్నారు. అధికారులు వాటిని మరోసారి సమగ్రంగా పరిశీలించి, అదనంగా చేర్చాల్సిన అంశాలు లేదా ప్రతిపాదనల్లో పొందుపరచని పనులు ఏవైనా ఉంటే వెంటనే పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. ప్రతి పనికి సరైన అంచనాలు రూపొందించాలని, వాస్తవ వ్యయం కంటే తక్కువ మొత్తంతో ప్రతిపాదనలు పంపించి, పనులు ప్రారంభమైన తర్వాత అదనపు నిధుల కోసం ఇబ్బందులు పడే పరిస్థితి తీసుకురావద్దని స్పష్టం చేశారు.ముఖ్యంగా ఇరిగేషన్ శాఖలో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూసేకరణకు సంబంధించి భూమి విస్తీర్ణం, ప్రస్తుత మార్కెట్ విలువ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఖచ్చితమైన అంచనాలు రూపొందించాలని తెలిపారు. బడ్జెట్‌లో అవసరమైన నిధులకు ప్రొవిజన్ ఉన్నప్పుడే సంబంధిత పనులకు టోకెన్ జనరేట్ చేసి తదుపరి ప్రక్రియ చేపట్టడం సాధ్యమవుతుందని వివరించారు. కాబట్టి ఏ ఒక్క పని లేదా అవసరమైన అంశం కూడా బడ్జెట్ ప్రతిపాదనల్లో మిస్ కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పనులు పూర్తయిన తర్వాత బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు లేవని, అవసరమైన అంశాలు ప్రతిపాదనల్లో పొందుపరచలేదని చెప్పే పరిస్థితి రాకూడదని, అలాంటి తప్పిదాలకు సంబంధిత శాఖల నోడల్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. విద్యుత్ శాఖకు సంబంధించి గతంలో వచ్చిన విద్యుత్ ఛార్జీలను ప్రాతిపదికగా తీసుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తగిన అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అదనంగా చేర్చాల్సిన అంశాలుంటే సంబంధిత అధికారులు తమ పేరుతో మెమోరాండం సమర్పించి, అవసరమైన ప్రతిపాదనలను జత చేయవచ్చని తెలిపారు.

చెన్నూరు పుష్కర ఘాట్ల అభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష

చెన్నూరు గోదావరి పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే ఎడమవైపు ఘాట్‌కు మంజూరైన అభివృద్ధి పనులు, మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాల వివరాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కుడివైపు ఘాట్‌కు సంబంధించి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, వాటికి సంబంధించిన సమగ్ర అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. గతంలో ఆమోదించిన అంచనాల్లో పొందుపరిచిన పనులు, ఇంకా చేపట్టాల్సిన మిగిలిన పనుల వివరాలను స్పష్టంగా పరిశీలించి ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు.ఇరిగేషన్ శాఖకు సంబంధించి మంచిర్యాల, చెన్నూరు డివిజన్ల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా స్థాయి ఇరిగేషన్ అధికారి రెండు డివిజన్ల అధికారులతో సంప్రదింపులు జరిపి, అవసరమైన పనులన్నింటినీ సమగ్రంగా గుర్తించి ప్రతిపాదనలు రూపొందించే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఘాట్ల భద్రత, నిర్మాణాల పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఉన్న ఘాట్లు, ఇతర నిర్మాణాల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, అదనపు సదుపాయాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ముఖ్యమైన పనులపై నిర్వహించే సమీక్ష సమావేశాలకు సంబంధిత శాఖల బాధ్యతాయుత అధికారులు తప్పనిసరిగా హాజరై పూర్తి వివరాలు అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



యూడబ్ల్యూహెచ్ఎంఎస్ పోర్టల్ ద్వారానే సరుకుల ఇండెంట్

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10,(ప్రజా జ్యోతి) ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు అందించే సరుకుల సరఫ రాలో పారదర్శకత ఉండేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాకాఫ్ ద్వారా వివి ధ ప్రభుత్వ వసతి గృహాలు, కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలకు సరఫరా చే స్తున్న సరుకుల కోసం కొత్త గా ఏర్పాటు చేసిన 'యూని ఫైడ్ వెల్ఫేర్ హాస్టల్ మేనేజ్ మెంట్ సిస్టమ్' పోర్టల్ ద్వా రా ఇండెంట్ నమోదు, తదితర అంశాలపై అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు, సలహా లు అందజేశారు.ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మా ట్లాడుతూ, ప్రతి నెలా 5వ తేదీ లోపు సంబంధిత అధి కారులందరూ యు డబ్లు హెచ్ ఎం ఎస్ పోర్టల్ ద్వారా విధిగా ఇండెంట్ నమోదు చేసుకోవాలని ఆదేశించారు. వసతి గృహాలకు చేరే సరు కుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే స్వీక రించాలని, ఒకవేళ నాణ్యత లోపిస్తే ఆ సరుకులను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించ కుండా వెంటనే వెనక్కి పం పించాలని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీ త, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సోనియా వివిధ వసతి గృహాల సంక్షే మాధికారులు, కేజీబీవీ స్పె షల్ ఆఫీసర్లు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, నా కాఫ్ ఇన్‌ఛార్జ్ రమాకాంత్, వంశీకృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





జాతర్లలో అంబరాన్నంటిన దండారి గుస్సాడి ముగిం పు వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ పీఓ మకరంద్

సంప్రదాయ నృత్యాలతో అలరించిన ఎంపీ గోడంనగేష్, పీఓ మకరంద్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామంలో దండారి గుస్సాడి ముగింపు వేడుకలు అంగరంగ వైభవంగా జ రిగాయి. ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగేష్ ఆధ్వర్యంలో ఆయన స్వ గ్రామమైన జాతర్లలో గత 11 సంవత్సరాలుగా ఈ ఉ త్సవాలను ఘనంగా నిర్వ హిస్తున్నారు. ఈ ఏడాది కూ డా సుమారు 35 నుంచి 40 గ్రామాలకు చెందిన దండారి--గుస్సాడి బృందాలను ఆహ్వా నించి వారికి బహు మతులు అందజేసి ఘనంగా సత్కరించారు.

ప్రత్యేక పూజలతో ప్రారం భమైన వేడుకలు

వేడుకల్లో భాగంగా ఎంపీ గోడం నగేష్ గ్రామ పటేళ్లు, దేవారీలతో కలిసి ఆదివా సీల ఆరాధ్య దైవాలైన ఎ త్మాసూర్, గుస్సాడి దేవత లకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం వివి ధ గ్రామాల నుంచి వచ్చిన గుస్సాడి బృందాల ఆటపా టలు, సంప్రదాయ నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆక ర్షణగా నిలిచాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా భక్తులకు, కళాకారులకు ఎంపీ ఆధ్వర్యంలో భో మమమమమమ్మమజనమ్మ వసతి కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన సంస్కృతి, సంప్రదాయాలే ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు నిస్తున్నాయని అన్నారు. మన సంస్కృతిని, ఆచార వ్యవహారాలను కాపాడు కుంటూ భావితరాలకు అం దించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని పేర్కొన్నారు. ఎత్మాసూర్, గుస్సాడి దేవతల ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లి విరియాలని ఆకాంక్షించారు. వచ్చే ఏడాది మరింత ఉత్సాహంతోదండారి--గుస్సాడి ఉత్సవాలను నిర్వహిం చుకుందామని పిలుపుని స్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఆదివాసీ సంప్రదాయ వేష ధారణలో ఆకట్టుకున్న ఐటీ డీఏ పీఓ

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉట్నూర్ ఐటీడీఏ



ప్రాజెక్టు అధికారి (పీఓ) మంద మకరంద్ ఆదివాసీ సంప్రదాయ ధోతీ వేషధారణలో విచ్చేసి ప్రత్యే క ఆకర్షణగా నిలిచారు. అం తేకాకుండా గోండి భాషలో ప్రసంగిస్తూ ఆదివాసీల గొ ప్ప సంస్కృతి, సంప్రదాయా లను కాపాడుకుంటూ భావి తరాలకు అందించాలని పి లుపునిచ్చారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం కారణం గా రాష్ట్రంలో వర్షపాతం తక్కువగా నమోదైందని, వర్షాభావ పరిస్థితులతో రైతులు పంట నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలి పారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా 125 రోజుల పని కల్పించి గ్రామీణ ప్రజలకు కొంతమేర ఉపశమనం కల్పిస్తోందని వివరించారు. పిల్లలు తప్పనిసరిగా పాఠశాల లకు వెళ్లాలని, 18 సంవ త్సరాలు నిండిన యువత ఉపాధి అవకాశాల కోసం యూత్ ట్రైనింగ్ సెంటర్లలో (వైటిసి) ఏదో ఒక నైపుణ్య శిక్షణ పొందాలని సూచించా రు. నీటిని వృథా చేయకుం డా పొదుపుగా వినియోగిం చాలని, ప్రతి ఒక్కరూ ఇంకు డు గుంతలు ఏర్పాటు చేసు కొని వర్షపు నీటిని భూగ ర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.అనంతరం ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఐటీడీఏ పీఓ మంద మక రంద్ కూడా సంప్రదాయ గు స్సాడి నృత్యాల్లో పాల్గొని అందరినీ అలరించారు. అ ధికారులూ,



ప్రజాప్రతిని ధు లూ ఆదివాసీ సంస్కృతిలో భాగస్వాములవడం వేడు కలకు మరింత ప్రత్యే కతను తీసుకొచ్చింది.

పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

ఈ ముగింపు వేడుకల్లో సుమారు 35 గ్రామాలకు చెందిన గుస్సాడి బృందా లు, పటేళ్లు, దేవారీలు పా ల్గొన్నారు. వీరితో పాటు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యు లు తాటిపల్లి రాజు, ఏపీఓ ఆత్రం భాస్కర్, గోడం చంద న్, ఉట్నూర్ టి డబ్లు డిటి డబ్లువొ, పాయల్ శరత్, వా గ్మారే శైలేందర్, బీజేపీ నా యకులు, కేస్లాపూర్ సర్పం చ్ మెస్రం తుకారాం, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వి. ర మణ, దిశా డైరెక్టర్ పెందూర్ తులసీరామ్, అడ్వకేట్ ఎ ట్టం రాములు యాదవ్, వివి ధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకు లు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆదివాసీ సం స్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన జాతర్ల దండారి--గుస్సాడి ముగిం పు వేడుకలు ఆటపాటలు, నృత్యాలు, సంప్రదాయ ఆ చారాల నడుమ ఉత్సాహ భరితంగా ముగిశాయి.

ఏఎస్‌డీడీ జాబితాలో ఉన్న వారికి మరో అవకాశం

అదనపు కలెక్టర్ ఆర్. ఎస్. చిత్రు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10,(ప్రజా జ్యోతి) ఓటరు జాబితా ప్రత్యేక సవ రణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబి తా నుంచి ఏఎస్‌డీడీ జాబి తాలో నమోదు అయినా వారికి తమ ఓటు హక్కును పొందెందుకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించందని అదనపు కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధు లు, సంబంధిత అధికారుల తో ఆయన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహిం చి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఎ స్‌డీడీ జాబితాలో పేర్లు ఉ న్నవారు మరోసారి అనెక్సర్ -ఏ ఎన్యుమరేషన్ ఫారం నింపి సమర్పించడం ద్వారా ఓటరు జాబితాలో తమ పేరును పునరుద్ధరించుకునే అవకాశం



ఉందని స్పష్టం చేశారు. స్థానికంగా ఉండి ఇంతవరకు ఎన్యుమరేషన్ ఫారం ఇవ్వనివారు అనెక్సర్- బి ద్వారా సమర్పించాల న్నారు. అలాగే నివాసం మా రినవారు అనెక్సర్ -సి నింప డంతో పాటు నివాస ధ్రువ పత్రం సమర్పించావాల్సి ఉందన్నారు. అయితే ఇది కేవలం ఏఎస్‌డీడీ జాబితా లో ఉన్నవారికే మరో అవకాశం ఉందాని, ఈ నెల 21వ తేదీలోగా



సంబంధిత ప్రక్రి యను పూర్తి చేయవలసి ఉందన్నారు. ఈ విషయం పై రాజకీయ పార్టీల ప్రతిని ధులకు, ఓటర్లకు అవగాహ న కల్పించాలని అధికారుల ను ఆదేశించారు.ఈ సమా వేశంలో డీఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర రావు, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల పర్యవేక్షణ అధికారి నలందప్రియ, నాయబ్ తహసీల్దార్ మధుసూదన్, వివిధ పార్టీల రాజకీయ ప్ర తినిధులు, అధికారులు, సి బ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

పట్టణాభివృద్ధే ధ్యేయం





ఆర్ యూబి, ఆర్ఓబి ప నులను వేగవంతం చేయాలి – ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10,(ప్రజా జ్యోతి) నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవ ర్, అండర్ బ్రిడ్జిలు, రోడ్ల ని ర్మాణ పనులను మరింత వే గవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ స్.రాజేశ్వర్ తో కలిసి ఆయన ప్రత్యేక సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష జరి పారు.ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ, రోడ్ల విస్తరణ పనులను ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రారంభం నుండి ముగింపు వరకు కచ్చిత మై న మ్యాపింగ్ చేయాలని స్ప ష్టం చేశారు. ల్యాండ్ అక్విజి షన్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసి, ఇందుకు సం బంధించిన బాధ్యతలను మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బీ అధికారులు ప్రత్యే కంగా పర్యవేక్షించాలన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా కోల్పోయిన బోర్‌వెల్స్‌కు త క్షణమే నష్టపరిహారం చెల్లిం చాలని, అలాగే మాస్క్ పే మెంట్స్, బోర్‌వెల్ పేమెంట్స్ ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. బ్రి డ్జిలతో పాటు రోడ్ల విస్తర ణ పూర్తి కాకపోవడంతో ప్రజలకు ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేం దుకు అధికారులు సమన్వ యంతో పనిచేయాలని సూ చించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ జగదీశ్వర్ రావు, చీఫ్ ఇంజనీర్ నర్సింగ్ రావు,ము న్సిపల్ కమిషనర్ జగదీశ్వ ర్ గౌడ్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, రైల్వే, ఇతర ఇంజనీ రింగ్ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు, తదితరులు పా ల్గొన్నారు.

సిబ్బంది విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దు

గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కృషి చేయాలి

ఆర్థిక నేరాల నియంత్రణకు పటిష్టమైన గస్తీ, పెట్రోలింగ్ నిర్వహించాలి

అదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో మెన్ బ్యారక్, ప్రహరీ గోడ ప్రారంభం

ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

రికార్డుల నిర్వహణలో ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10,(ప్రజా జ్యోతి) పోలీసు సిబ్బంది విధులను క్రమశిక్షణతో, సమయపాల నతో, నిజాయితీగా నిర్వహి స్తూ పోలీసు వ్యవస్థ కీర్తి ప్ర తిష్టలను పెంచేలా కృషి చే యాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం ఆదిలా బాద్ రూరల్ పోలీస్ స్టేష న్‌లో మెన్ బ్యారక్ పునరు ద్ధరణతో పాటు నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను జి ల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేష న్‌ను సందర్శించి సిబ్బంది తో సమావేశమై విధుల ని ర్వాహణ, కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాల పై సూచనలు చేశారు. ఆర్థిక నేరాల నియంత్రణకు పటిష్ట మైన గస్తీ, పెట్రోలింగ్, బీట్ నిర్వహిస్తూ నేరాలకు అవ కాశం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మండలంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేకంగా కృషి చేస్తూ గంజాయి రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీ ర్చిదిద్దాలని తెలిపారు. గం జాయి సాగు, అక్రమ రవా ణా, విక్రయాలకు సంబంధిం చిన సమాచారం అందించిన వారికి నగదు రివార్డులు అందజేస్తామని వెల్లడించారు గంజాయి రవాణా చేసిన సేవించిన వ్యాపారం చేసిన పండించిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు రాకుం డా సిఫార్సు చేయడం జరు గుతుందని తెలిపారు. ప్రజలు గంజాయి పై లేదా అసాంఘిక కార్యకలాపాల పై నేరుగా జిల్లా ఎస్పీ గారిచే నిర్వహించబడే వాట్సాప్ నంబర్ 8712659973 కి సమాచారం అందించవ చ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా



వ్యవహరిస్తూ వారి సమస్యలను బాధ్యతా యుతంగా పరిష్కరించాలని, ఫి ర్యాదులపై వెంటనే స్పందించి సంబంధిత దర్యాప్తు అధి కారులను నియమించి బా ధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. పోలీస్ స్టేషన్ రికా ర్డులను ఎప్పటికప్పుడు న వీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని, కేసు లలో నిష్పక్షపాతంగా, సమ గ్రంగా దర్యాప్తు నిర్వహించి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలని తెలిపారు. నేరస్తులకు శిక్షలు పడినప్పు డే పోలీసు వ్యవస్థపై ప్రజ లకు మరింత నమ్మకం పెరు గుతుందని పేర్కొన్నారు. అ దేవిధంగా పోలీస్ స్టేషన్ రి కార్డులు, రిసెప్షన్ సెంటర్ వివరాలను సీసీ టీఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు నమో దు చేస్తూ రికార్డుల నిర్వహ ణలో ఆదిలాబాద్ జిల్లా రా ష్ట్రస్థాయిలో ముందంజ లో ఉండేలా సిబ్బంది కృషి చే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా, ఎస్ఐ వి. వి ష్ణువర్ధన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోనాలలో కలకలం సృష్టించిన కొండముచ్చును సురక్షిత ప్రాంతానికి తరలింపు



సోనాల, నవంబర్ 10 (ప్రజాజ్యోతి):సోనాల మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గత కొన్ని రోజులుగా సంచరి స్తూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి న కొండముచ్చును అటవీ శాఖ అధికారులు ఎట్టకే లకు బంధించారు. దీనిపై అప్రమత్తమైన గ్రామ పంచాయతీ వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే సోనాల అటవీశాఖ సిబ్బంది స్థానికుల సహాయంతో ఎటువంటి నష్టం జరగకుండా, ఎంతో చాకచక్యంగా కొండముచ్చును సురక్షితంగా బంధించినట్లు మండల అటవీ క్షేత్రాధికారి కవిత తెలిపారు. కొండముచ్చు బంధించబడడంతో గ్రామస్థులు, ప్రయా ణికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం బంధించిన కొండము చ్చును ఎవరికీ ఎలాంటి హాని కలగకుండా మహారాష్ట్ర అటవీ ప్రాంతం లోని సురక్షిత ప్రదేశానికి తరలించి నట్లు వెల్లడించారు.

అదిలాబాదులో ఓవర్ రైల్వే బ్రిడ్జీ పనులు పూర్తి చేయాలి

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ నియోజక వర్గంలోని ఆదిలాబాద్ పట్ట ణంలో నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓబి), రైల్వే అండర్ బ్రిడ్జి(ఆర్ యు బి) పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆది లాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులను ఆదేశించారు.మంగళ వారం ఎమ్మెల్యేఆర్ బి శాఖ చీఫ్ ఇంజనీర్ (సి ఈ)సంబంధిత అధికారు లతో కలిసి ఆర్ మో బి/ ఆర్ యుబి నిర్మాణ పనులను క్షే త్రస్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ భూసేకరణ సమస్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా పనుల్లో జాప్యం జరుగుతోందని, ఇకపై అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రైల్వే శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ వాటా లేకుం డానే రూ.104.50 కోట్ల ని ధులను తీసుకురావడంలో కృషి చేశామని, అలాగే పెండింగ్ లో ఉన్న భూసేకరణకు సంబంధించి రూ.14.80 కోట్ల నిధులు విడుదల చేయిం చామని తెలిపారు.నిధులు తీసుకురావడం తన బాధ్య తగా భావించి కృషి చేశాన ని, ఇప్పుడు పనులను వేగ వంతం చేసి నిర్ణీత గడువు లో పూర్తి చేయడం అధికా రుల బాధ్యత అని స్పష్టంచే శారు. ఆర్ ఓ బి/ఆర్ యు బి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు, సంబంధిత శాఖ మధ్య సమన్వయం పెంచుకుని పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచ డమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు స్పష్టం చేశారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యా దుదారులతో బాధ్యతాయుతంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించాలి

ఫిర్యాదు వచ్చిన వెంటనే దర్యాప్తు అధికారులను ని యమించి విచారణ ప్రారం భించాలి

రిసెప్షనిస్ట్ అధికారులతో నే రుగా, స్టేషన్ హౌస్ ఆఫీసర్ల తో వీసీ ద్వారా సమావేశం

సిబ్బందికి రిసెప్షన్ వర్టికల్ పై సూచనలు చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ బ్యూరో,(ప్రజా జ్యోతి) పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో పోలీసులు బాధ్యతాయుతంగా, మర్యాదపూర్వ కంగా వ్యవహ రిస్తూ ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ సూచించా రు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు ముఖ్య కా ర్యాలయంలో పోలీస్ స్టేష న్లలో రిసెప్షనిస్ట్ విధులు ని ర్వహించే సిబ్బందిచే నేరుగా మరియు స్టేషన్ హౌస్ ఆఫీ సర్లు, సర్కిల్ అధికారులు, డీఎస్పీలతో వీసీ ద్వారా స మావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవం గా మాట్లాడుతూ వారి సమ స్యలను ఓపికగా వినాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా వెంటనే సంబంధిత దర్యాప్తు అధికారులను నియమించి విచారణ ప్రారంభిం చాలని తెలిపారు. ప్రతి ఫిర్యాదు పై సమగ్రంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి ని ర్దీత సమయంలో విచారణ పూర్తి చేసి సరైన నివేదిక అందించాలని సూచించారు. పలు ఫిర్యాదుల విషయంలో ఎస్ఐ స్థాయి అధికారులు నేరుగా దర్యాప్తులో పాల్గొని విచారణ కొనసా గించాలని, బాధితులకు పో లీసులపై నమ్మకం కలిగించే విధంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజల సమస్యల ను బాధ్యతాయుతంగా పరి ష్కరించినప్పుడే పోలీస్ శా ఖ గౌరవం, కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో రిసెప్షన్ వర్టికల్‌పై సమీక్షలు నిర్వహి స్తున్న నేపథ్యంలో ఆదిలా బాద్ జిల్లా మరింత మెరు గైన పనితీరును కనబరచా లని సూచించారు. పోలీస్ స్టేషన్ల వారీగా నేను సైతం కార్యక్రమంలో భాగంగా సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు చే పట్టాలని తెలిపారు. దర్యా ప్తు అనంతరం ప్రజలు అం దించే అభిప్రాయాలు పోలీ సుల పనితీరుకు అనుగు ణంగా ఉండేలా న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారణ జరపాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును క్రమబ ద్ధీకరిస్తూ, సంఘటన స్థలంలో అవసరమైన విచారణ చేపట్టి, బాధితులకు సరైన న్యాయం జరిగేలా పూర్తి బాధ్యతతో విధులు నిర్వ హించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీఆర్బీ ఎస్ఐ ప్రవీణ్, రిసెప్షనిస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

నేడు ఆదిలాబాద్ ఐటి టవర్ కు ప్రారంభోత్సవం

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఉమ్మడి జిల్లా పర్యటన

బాసర సరస్వతీ దేవాలయం సందర్శనతో పాటు త్రిబుల్ ఐటీ కళాశాల సందర్శన

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో దాదాపు 50 కోట్లతో నిర్మించిన ఐటి టవర్ కు నేడు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఐటీ టవర్‌ను ప్రారం భించేందుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దీ ళ్ళ శ్రీధర్ బాబు ఆదిలాబా ద్ జిల్లా కేంద్రానికి రానున్నట్లు అధికార వర్గాలు తెలి పాయి. హైదరాబాద్ బేగం పేట విమానాశ్రయం నుంచి 11:30 గంటలకు హెలీపాడ్ ద్వారా బయలు దేరి ఆది లాబాద్ కు 12:30 గంటలకు చేరుకుంటారు. 12:30 గంటలకు ఐటి టవర్ ను ప్రారంభించి దాదాపు అధికారులతో రెండు గంటలసేపు సమా వేశం అవుతారు. అనంతరం 2:30 గంటలకు అయన అదిలాబాదు నుంచి ఎలిపాడ్ ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర కు చేరుకొని సరస్వతి దేవి ఆలయాన్ని సందర్శిస్తారు. సరస్వతి దేవి దర్శనం అనంతరం ఆయన అధికారులు అనధికారులతో ప్రత్యేక సమావేశం అవుతారు. అనంతరం 3 గంటలకు అయన త్రిబుల్ ఐటీ బాసర కళాశాలను సందర్శిస్తారు. 3:30 గంటలకు కళాశాలలో అధికారులతో ప్రత్యేక సమావేశ మై సమీక్షించి తిరిగి సా యంత్రం 5 గంటలకు హై దరాబాదుకు పయనం అవుతారు.



దుబార్‌పేట్ లో నూతన వివో భవన నిర్మాణాని కి భూ మిపూజ



ఇచ్చోడ, నవంబర్ 10, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా, ఇచ్చోడ మండలం దుబార్‌పేట్ గ్రా మంలో మంగళవారం నూ తన వివో భవన నిర్మాణ ప నులను భూమి పూజ చేసి ప్రారంబించారు. ఈ ప్రారం భోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాళ్లే ప్రవీణ వి ఠల్, ఉప సర్పంచ్ సిడాం ఆనంద్ రావు, ఏపీఎం జగ దీశ్వర్, ఐకెపి సీసీ మైమూన్ బి, వివోఏ మమత, వివో గ్రామ అధ్యక్షురాలు వెడ్మ కమల, నాగు బాయి, డ్వాక్రా సంఘాలు, మహిళా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని భవన నిర్మాణం విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.ఈ నూతన భవన నిర్మాణం గ్రామ అభివృద్ధికి మరింత తోడ్పడాలని గ్రామస్తులు ఆశిస్తున్నారు.

పివిటిజి అభ్యర్థులకు విధుల్లో చేరేందుకు అనుమతి

ఇతర కేటగిరీల నియామక ప్రక్రియ రద్దు

త్వరలో కొత్త నోటిఫికేషన్

రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథో డ్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10,(ప్రజా జ్యోతి) రిమ్స్ ఆదిలా బాద్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఖాళీ పోస్టుల భర్తీకి సంబం ధించి పివిటిజి (ప్రత్యేకంగా బలహీన గిరిజన తెగలు) కేటగిరీ అభ్యర్థులకు విధుల్లో చే రేందుకు అనుమతి మంజూరు చేసినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తెలిపారు. జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదే శాల మేరకు పివిటిజి అభ్య ర్థులను నియామకానికి పరిగణనలోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. మిగిలిన ఇతర కేటగిరీల పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే చేపట్టిన ఎంపిక, నియామక ప్రక్రియను రద్దు చేసినట్లు స్పష్టం చేశారు. ఇతర కేటగిరీల ఖాళీల భర్తీకి నిబంధనల ప్రకారం త్వరలో కొత్త నోటిఫికేషన్ జారీ చేసి, ఎంపిక ప్రక్రియను తిరిగి చేపట్టనున్నట్లు తెలి పారు. కొత్త నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇతర కేటగిరీల అభ్యర్థులు విధుల్లో చేరరాదని స్పష్టం చేశారు.

నేడు ఆదిలాబాద్ ఐటి టవ ర్ కు ప్రారంభోత్సవం

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఉమ్మడి జిల్లా పర్యటన

బాసర సరస్వతీ దేవాలయం సందర్శనతో పాటు త్రి బుల్ ఐటీ కళాశాల సంద ర్శన

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో దాదాపు 50 కోట్లతో నిర్మించిన ఐటి టవర్ కు నేడు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఐటీ టవర్‌ను ప్రారం భించేందుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దీ ళ్ళ శ్రీధర్ బాబు ఆదిలాబా ద్ జిల్లా కేంద్రానికి రానున్నట్లు అధికార వర్గాలు తెలి పాయి. హైదరాబాద్ బేగం పేట విమానాశ్రయం నుంచి 11:30 గంటలకు హెలీపాడ్ ద్వారా బయలు దేరి ఆది లాబాద్ కు 12:30 గంట లకు చేరుకుంటారు. 12:30 గంటలకు ఐటి టవర్ ను ప్రారంభించి దాదాపు అధికారు లతో రెండు గంటలసేపు సమా వేశం అవుతారు. అనంతరం 2:30 గంటలకు అయన అదిలాబా దు నుంచి ఎలిపాడ్ ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర కు చేరుకొని సరస్వతి దేవి ఆలయాన్ని సందర్శిస్తారు. సరస్వతి దేవి దర్శనం అనంతరం ఆయన అధికారులు అనధికారులతో ప్రత్యేక స మావేశం అవుతారు. అనంతరం 3 గంటలకు అయన త్రిబుల్ ఐటీ బాసర కళాశాలను సందర్శిస్తారు. 3:30 గంటలకు కళాశాల లో అధికారులతో ప్రత్యేక సమావేశ మై సమీక్షించి తిరిగి సా యంత్రం 5 గంటలకు హై దరాబాదుకు పయనం అవు తారు.